వైఎస్ఆర్-అన్నమయ్య
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
శనివారం 29 జూన్ 2024

## మర్యాదపూర్వక కలయిక

**రాయచోటి, జూన్ 28, ప్రభాతవార్త:**
గాలివీడు రోడ్డులోని తన స్వగృహంలో మాజీ ఎమ్మెల్యే మరియు మాజీ పార్లమెంటు సభ్యులు సుగవాసి పాలకొండరాయుడును మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం పెద్దాయన పాలకొండ రాయుడు మంత్రిని ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు.



### ఏపీ పీజీ ప్రవేశపరీక్షలో
## గాలివీడు విద్యార్థికి 4వ ర్యాంక్

**గాలివీడు, జూన్ 28(ప్రభాతవార్త):**



ఏపీ పీజీ సెట్ పరీక్ష ఫలితాలలో గాలివీడు విద్యార్థి ముజఫర్‌హుసే ్సన్ 4వ ర్యాంకు సాధించినట్లు కుటుంబసభ్యులు తెలిపారు. మండల కేంద్రం పెద్దూరులో నివాసముంటున్న షేక్ మొహమ్మద్ కుమారుడు ముజఫర్‌హుస్సేన్ అత్యంత ప్రతిభ కనబరిచి ఉర్దూ విభాగంలో మెరుగైన ర్యాంక్‌ను సాధించినట్లు తెలిపారు. తల్లి దండ్రులు కూలీ నాలీ చేసుకుంటూ తాను చదువుకోవడానికి ప్రోత్సాహం కల్పించడంతో ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గ్రాడ్యుయేషన్ పూర్తి చేశానన్నారు. అనంతరం ఎస్వీ యూనివర్శిటీలో ఎంఏ(ఉర్దూ) పూర్తి చేసి యూపీఎస్సీ ద్వారా ఉద్యోగం సాధించాలన్నదే తన ఆశయం అని స్పష్టం చేశారు. ఈ విజయం సాధించడానికి సహకరించిన ఉపాధ్యాయులు, తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# చిరువ్యాపారులపై దందా

- నెలకు రూ.లక్ష దాకా వసూళ్లు
- మున్సిపల్ కాంప్లెక్స్‌లో నాలుగు గదులు
- తన అనుమతి లేనిదే తోపుడుబండి నై
- ఓటు వేయని వారి నుండి ఎన్నికల డబ్బులు కూడా వసూళ్లు



**పులివెందుల, జూన్ 28, ప్రభాతవార్త ః**
పులివెందుల నడిబొడ్డున ఉన్న బీఎస్ఎన్ఎల్ కార్యాలయం సమీపంలో ఉన్న వైకాపా నాయకుడిగా చెలామణి అవుతున్న ఓ వ్యక్తి అనుమతి లేనిదే ఏ చిరు వ్యాపారి విక్రయాలు జరిపేందుకు వీలు లేదు. ఇక్కడ చిరువ్యాపారులు తోపుడు బండి మీద, బుట్టలు పెట్టుకుని వ్యాపారాలు చేసుకుంటూ ఉంటారు. వీరందరూ అక్కడ వ్యాపారాలు నిర్వహించుకోవాలంటే మున్సిపల్ పన్నుతోపాటు ఓ వ్యక్తికి రౌడీమామూలు ప్రతిరోజు రూ.100 కొట్టాల్సిందే. అంతేకాకుండా బుట్టల వ్యాపారుల సరుకులు మిగిలితే వాటిని ఇంటికి తీసుకు పోవడం కష్టం. జగనన్న మాల్ కాంప్లెక్స్‌లో అనధికారికంగా రూము కూడా ఉన్నట్లు తెలిసింది. ఈ రూములోనే వ్యాపారం చేసుకునే చిరు వ్యాపారులు మిగిలిన సరుకులు పెటుకోవాలి. అందుకు గాను రోజూ ఇచ్చే మామూలు కాకుండా నెలకు ప్రతి ఒక్కరు రూ.1000 ఇవ్వాల్సిందేనని కూడా సమాచారం. కొత్తగా కట్టిన మున్సిపల్ కాంప్లెక్స్‌లో కూడా తనకు అనధికారికంగా నాలుగు రూములు కూడా కలిగి ఉన్నట్లు తెలిసింది. కాంప్లెక్స్ పక్కనే ప్రభుత్వ స్థలంలో ఒక బంకు కూడా ఏర్పాటు చేసుకున్నాడు. దాని చుట్టూ తోపుడు బండిపైన చిరువ్యాపారులు క్రమ విక్రయాలు జరుపుకోవాలంటే మామ్మూళ్లు ఇవ్వాల్సిందే. అతని అనుమతి లేకుండా కాదని పెట్టుకుంటే మున్సిపల్ అధికారులతో వారిని బెదిరించి కొననీయకుండా చేసేవాడు. వైకాపా ప్రభుత్వ హయాంలో వైకాపా నాయకుల అండతో ఆ ప్రాంతాన్నంతా తన కనుసన్నల్లో శాసించాడు. కానీ ఇతను చేస్తున్న దంతా వైకాపా పెద్దలకు తెలియదో లేకుంటే తెలిసి కూడా పట్టించుకోలేదో తెలియడం లేదు. ఈ విషయం ఎవరికైనా చెబితే ఇక్కడ వ్యాపారాలు చేసుకోనివ్వను అని బెదిరించినట్లు సమాచారం. అయితే వైకాపా ప్రభుత్వం కోల్పోయి కూటమి ప్రభుత్వం రావడంతో కొంతమంది చిరు వ్యాపారులు కూటమి నాయకుల దృష్టికి తీసుకువెళ్లినట్లు, అందుకు కూటమి నాయకులు అక్కడ కోడిగుడ్ల వ్యాపారం ఎత్తివేయాలని పట్టుపట్టినట్లు సమాచారం. అయితే వైకాపాకు చెందిన వాడిని కాబట్టే నన్ను ఖాళీ చేయిస్తున్నారని అధిష్టానం దృష్టికి తీసుకువెళ్లి గొడవ జరిగే దానికి కారణం అయినట్లు కూడా తెలుస్తోంది. అయితే కూటమి నాయకులు పోలీసులతో కూడా వ్యాపారం చేసుకున్నా ఇబ్బంది లేదని, చిరువ్యాపారులతో దందాలు చేస్తే సహించేది లేదని చెప్పారు. మరి పోలీసు అధికారులు ఏం నిర్ణయం తీసుకుంటారో వేచి చూడాల్సిందే.

### ఓటు వేయని వారి నుండి ఎన్నికల డబ్బులు కూడా వసూలు

సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా ఓటర్లకు ఆయా పార్టీలు డబ్బులు పంపిణీ చేసిన విషయం తెలిసిందే. వైకాపా తరపున అంకాలమ్మపేటలో డబ్బులు పంపిణీ చేశాడని, అయితే పోలింగ్‌రోజున వివిధ కారణాల వలన ఓటు వేయడానికి రాని వారిని గుర్తించి మళ్లీ వాళ్ల ఇంటికి వెళ్లి ఓట్లు వేయడానికి రాలేదు కదా.. డబ్బులు వెనక్కి ఇవ్వమని ఇంట్లోకి దూరి ఇచ్చిన డబ్బులో సగం వెనక్కు తీసుకున్నట్లు సమాచారం. కాబట్టి ఇలాంటి వ్యక్తి అరాచకాలకు వైకాపా అధినాయకత్వం అడ్డుకట్ట వేస్తే మంచిదని, లేకుంటే ఇలాంటి వ్యక్తుల పట్ల పార్టీకి చెడ్డ పేరు వస్తుందని, ఆ దిశగా చర్యలు తీసుకోవాలని, వైకాపా పార్టీ అభిమానులు కోరుకుంటున్నారు.

### నిత్యవసర సరుకులు సరఫరాలో
## నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించేది లేదు

పౌరసరఫరాల గోదామును ఆకస్మిక తనిఖీ చేసిన జాయింట్ కలెక్టర్



బియ్యం బస్తాల తుకాలను పరిశీలిస్తున్న అన్నమయ్య జిల్లా జాయింట్ కలెక్టర్

**లక్కిరెడ్డిపల్లె, జూన్ 28, ప్రభాతవార్త:**
నిత్యవసర సరుకులను చైక దుకాణాలకు సరఫరా చేయడంలో నిర్లక్ష్యం వహిస్తే అధికారులను ఉపేక్షించేది లేదని అన్నమయ్య జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ పేర్కొన్నారు. మండల కేంద్రంలోని పౌర సరఫరాల గోదామును శుక్రవారం అన్నమయ్య జిల్లా జాయింట్ కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గోదాము నిర్వహణలో అవకతవలకు పాల్పడిన, ఉదాసీనంగా వ్యవహరించిన చర్యలు తప్పవని గోదాము అధికారి మల్లికార్జున బాబును హెచ్చరించారు. గోదాములోని స్టాకు రిజిస్టరు. సరుకుల దిగుమతి దస్త్రాలను క్షుణ్ణంగా పరిశీలించారు. చౌక దుకాణాలకు సకాలంలో సరుకులను రవాణా చేయాలని అన్నారు. రేషన్ బియ్యం తమకు ఇంకా పంపలేదని డీలర్లు ఫిర్యాదు చేయకుండా సకాలంలో వారికి పంపించాలని గోదాము అధికారికి సూచించారు. చౌక దుకాణాలకు పంపించే బియ్యాన్ని తప్పనిసరిగా తూకం వేయాలని,తూకం వేయకుండా పంపిస్తే చర్యలు తీసుకుంటామని గోదాము సిబ్బందిని ఆయన హెచ్చరించారు. అనంతరం తూకాలు వేసే పరికరాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో లక్కిరెడ్డిపల్లె తహసిల్దార్ కుమారస్వామి, ఎన్ఫోర్స్మెంట్ డిప్యూటీ తహసిల్దార్ ఉస్మాన్ సాహెబ్, ఆర్ఐ సమ్మత్ ఖాన్ మరియు గోదాము సిబ్బంది పాల్గొన్నారు.

## ముగ్గురిపై కేసు నమోదు

**కడప క్రైం, జూన్ 28, ప్రభాతవార్త:**
నగరంలోని తాలూకా పీఎస్ పరిధిలో సయ్యద్ తమన్నా పదో తరగతి చదువుతోంది. ఈ అమ్మాయిని అదే ప్రాంతానికి చెందిన రహమతుల్లా అనే వ్యక్తి కుమారులు ఫయాజ్‌లు కామెంట్ చేసే వారు. ఆమె తమ్ముడు ఇమ్రాన్ అదే ప్రాంతంలో గురువారం రాత్రి ఓటారు బైకుపై వెళ్తుండగా రహమతుల్లా అనే వ్యక్తి గొడవపడ్డాడు. ఈ విషయం తెలుసుకొని తమన్నా, ఇమ్రాన్‌ల తల్లి సయ్యద్ రిజ్వాన్ వారిని అడిగేందుకు వెళ్లగా ముగ్గురు కలిసి ఆమెపై దాడి చేశారు. ఈ మేరకు బాధితురాలి ఫిర్యాదు మేరకు తాలూకా సీఐ ముగ్గురిపై కేసు నమోదు చేసి అరెస్టు చేశారు. కోర్టులో మెజిస్ట్రేట్ ముందు శుక్రవారం హాజరుపరచగా రిమాండ్‌కు తరలించారు.

### రాజంపేట ఫారెస్ట్ డివిజన్‌లో
# 'చలానా' అక్రమాలు

క్షేత్రస్థాయి అధికారులను తప్పించి...! ఉన్నతాధికారులకు మామూళ్లు పంపాలని భారీగా ముడుపులు స్మగ్లర్లకు దారిచ్చి...ఎర్రచందనం స్మగ్లింగ్

**రాజంపేట అర్బన్, జూన్ 28, ప్రభాతవార్త:**
రాష్ట్ర అటవిశాఖలో సంచలనం సృష్టించిన అనంతపురం జిల్లా అటవిశాఖలో 'చలానా'ల కుంభకోణం వ్యవహారం మరవక ముందే ఉమ్మడి కడప జిల్లా రాజంపేట ఫారెస్ట్ డివిజన్‌లో కూడ చలానాల అక్రమాలు జరిగినట్లు సమాచారం. డివిజన్ పరిధిలోని రైల్వేకోడూరు సబ్ డివిజన్‌లో చలానాల అక్రమాలు భారీగా జరిగినట్లు సమాచారం తెలిసింది. ఈ వ్యవహారంలో కొందరు ఫారెస్ట్ సెక్షన్ అధికారులు క్షేత్రస్థాయి అధికారులను బాధ్యులుగా చేసి అక్రమాలకు పాల్పడుతున్నట్లు తెలుస్తోంది. అక్రమాలను ప్రశ్నించే బీట్ అధికారులను జిల్లా అధికారి మేము చెప్పినట్లు వింటారని మిమ్మల్ని సస్పెన్షన్ చేయిస్తానని బీట్ అధికారులను బెదిరిస్తున్నారు. ఫలితంగానే గత ఏడాది సబ్ డివిజన్ పరిధిలోని పలువురు బీట్ అధికారులు ఇతర ప్రాంతాలకు బదిలీ చేయించుకొని వెల్లిపోయినట్లు తెలిసింది. ఓ జిల్లా స్థాయి ఉన్నతాధికారికి ఫారెస్ట్ సెక్షన్ అధికారులు ముడుపులు అలవాటు చేసినట్లు తెలుస్తోంది. ఫలితంగానే వీరి అక్రమాలు మరింత జోరుగా జరుగుతున్నాయి. చలానాల అక్రమాల విశయం ఉన్నతాధికారుల దృష్టికి కూడ వెల్లినట్లు ఫారెస్ట్ వర్గాల ద్వారా తెలిసింది. అక్రమ చలానాల వ్యవహారం బయటపడుతుందనే భయంతో ఓ ఫారెస్ట్ సెక్షన్ అధికారి సెలవుపై వెల్లిపోయినట్లు అటవి వర్గాల్లో పెద్దఎత్తున గుసగుసలు వినిపిస్తున్నాయి. సాధారణంగా కలప, టేకు ఎలాంటి పర్మిట్ లేకుండా రవాణా చేస్తున్న, నిబంధనలు పాటించకపోయిన చలానా రూపంలో పెనాల్టీ వేసి వసూళు చేస్తారు. ఇది కూడ సంబంధిత బీట్ అధికారి, రేంజర్ చేతులమీదుగా చలానాలు సిద్ధం చేయాల్సి ఉంది. అయితే రైల్వేకోడూరు సబ్ డివిజన్‌లో వారికి సంబంధం లేకుండానే నేరుగా ఓ ఉన్నతాధికారి అండతో సెక్షన్ అధికారులే అంతా తామే అన్నట్లు దందా చేస్తున్నారు. ఒక చలానా రాయడం దానిని వివిధ కేసుల వారికి చూపించి అక్రమాలకు పాల్పడినట్లు తెలుస్తోంది. అంతేకాకుండా చలానా వేసిన అనంతరం వాహణాల యజమానుల నుంచి అక్రమంగా ఫోన్ పే, గూగుల్ పే ఇతర అకౌంట్లకు అనధికారికంగా సొమ్ము వేయించుకున్నట్లు తెలిసింది. ఇలా అక్రమంగా సంపాదించిన సొమ్ములో ఉన్నతాధికారికి గత కొన్ని ఏళ్లుగా క్రమం తప్పకుండా ముడుపులు అందిస్తున్నట్లు సమాచారం. కొందరు సెక్షన్ అధికారులు క్షేత్రస్థాయిలో తనిఖీలకు వెల్లకుండా రోడ్లపైనే కాపుకాసి ఆదాయం వచ్చే పనులపైనే దృష్టి పెడుతున్నారు. రోడ్లపైనే వాహణాల తనిఖీ చేసి టేకు రవాణా చేసే వాహణదారుల నుంచి పెద్దఎత్తున ముడుపులు తీసుకుంటున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. వారు సెలవులో ఉన్న చలానాలు ఇస్తున్నారంటే ఉన్నతాధికారి అండ ఏ స్థాయిలో అండ ఉందో అర్థం చేసుకుకోవచ్చు. ఈ విశయాన్ని బీట్ అధికారులు రేంజర్‌లు, సెక్షన్ అధికారులకు భయపడి నోరు మెదపడం లేదని తెలుస్తోంది. బీట్ అధికారులను దబాయించి అక్రమాలు బయటపడితే ఉన్నతాధికారికి చెప్పి సస్పెన్షన్ చేయిస్తానని బెదిరిస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. మరోవైపు జిల్లా అధికారికి తిరుపతి స్క్వాడ్ వారికి ప్రతి నెల మామూళ్లు ఇవ్వాలని వసూళ్లు చేస్తున్నట్లు తెలిసింది. మరో వైపు రైల్వేకోడూరు సబ్ డివిజన్‌లో ఎర్రచందనం స్మగ్లింగ్ జోరుగా జరుగుతున్నట్లు తెలిసింది. క్షేత్రస్థాయిలో అధికారులను అవసరమైన సమయంలో స్మగ్లింగ్ జరిగే బీట్‌ల నుంచి ఇతర ప్రాంతాలకు పంపి వారు లేని సమయంలో స్మగ్లర్లకు సహకరిస్తున్నట్లు సమాచారం. తిరుపతి టాస్క్‌ఫోర్స్ వారికి కేసులు దొరుకుతున్న రైల్వేకోడూరు సబ్ డివిజన్‌లో మాత్రం ఎర్రచందనం పట్టుకున్న దాఖలాలు కనిపించడం లేదు. వీటిన్నింటిని బట్టి చూస్తే సబ్ కోడూరు సబ్ డివిజన్ పరిధిలో ఏ స్థాయిలో అక్రమాలు జరుగుతున్నాయో అర్థం చేసుకోవచ్చు. తిరుపతి పీసీసీఎఫ్ అక్రమాలపై దృష్టి సారించి అవినీతి అధికారులపై చర్యలు చేపట్టకపోతే రైల్వేకోడూరు ఫారెస్ట్ సబ్ డివిజన్ పరిధిలో పరిస్థితి మరింత దిగజారిపోయే పరిస్థితులు లేకపోలేదు.

## ఏపిఐఐసి పారిశ్రామికను సందర్శించిన పాలిటెక్నిక్ విద్యార్థులు

**మైదుకూరు జూన్ 28, ప్రభాతవార్త :**
మైదుకూరు పాలిటెక్నిక్ విద్యార్థులు శుక్రవారం పట్టణ సమీపంలోని ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రీయల్ ఇన్‌ఫ్రాక్చర్ కార్పోరేషన్ విద్యా పారిశ్రామిక యాత్రలో పాల్గొన్నారు. ఈ యాత్రలో సివిల్,మెకానాకల్, ఎలక్ట్రికల్ మరియు రెండవ సంవత్సరం ఇద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థులు ఆచరణాత్మక సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించడం,పర్యటనలో భాగంగా విద్యార్థులు ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమ మరియు పేపర్ ఉత్పత్తుల తయారీ పరిశ్రమలను సందర్శించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపల్ గురుయూర్తి మాట్లాడుతూ పారిశ్రామిక యాత్ర లక్ష్యం సైద్ధాంతిక అభ్యాసం మరియు ఆచరణాత్మవ అనవర్తనం మధ్య అంతరాన్ని తగ్గించడం అన్నారు. ఈ యాత్ర విద్యార్థులకు ఇంజనీరింగ్ రంగాలలో ప్రాక్టికల్ అనుభవాన్ని ఇవ్వడంలో చాలా సహాయపడుతుందని వారు తరగతి గది సిద్ధాంతాలను పరిశ్రమ పద్ధతులకు అనుసంధానించడం ద్వారా వారి భవిష్యత్తు కెరీర్‌ను మెరుగుపరుచుకుంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ లెక్చరర్ లలిత, చంద్రశేఖర్, సుభాష్ మరియు లెక్చరర్లు అశ్వర్ధరెడ్డి, గురుప్రసాద్, శాలిని తదితరులు పాల్గొన్నారు.



## అప్పుల బాధతో కౌలురైతు ఆత్మహత్య

**వేంపల్లె, జూన్ 28, ప్రభాతవార్త ః**
చక్రాయపేట మండలం కుమారకాల్వ గ్రామానికి చెందని కౌలురైతు గడ్డం రాజా (44) అప్పుల బాధ్యతో పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుని బంధువులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు చక్రాయపేట మండలం కుమారకాల్వకు చెందిన ఏసయ్య కుమారుడు గడ్డం రాజా 5ఎకరాల భూమి కౌలుకు తీసుకుని వరి, వేరుశెనగ, పొద్దుతిరుగుడు పంటలను సాగుచేయడం జరిగిందని బంధువులు తెలిపారు. పంటల కోసం రూ.10లక్షలు అప్పులు చేశాడనానరు. అప్పులు ఎక్కువ కావడంతో శుక్రవారం వేంపల్లెలోని ఐటీఐ వెనుక భాగంలో కౌలు రైతు రాజా పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడన్నారు. పురుగు మందు తాగిన వెంటనే మృతుడు బంధువులకు ఫోన్ చేసి విషయం చెప్పినట్లు తెలిపారు. వారు వెళ్లి చూసే సరికి అప్పటికే మృతిచెందాడన్నారు. వేంపల్లె ఆసుపత్రికి మృతదేహాన్ని తరలించినట్లు తెలిపారు. కౌలు రైతు ఆత్మహత్య విషయం తెలుసుకున్న టీడీపీ మండల కన్వీనరు రామ మునిరెడ్డి, ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టరు మహమ్మద్ షబ్బీర్, చక్రాయపేట మండల ఉపాధ్యక్షుడు ఎద్దుల చంద్రలు వెళ్లి మృతదేహాన్ని సందర్శించారు. మృతునికి భార్య సునీతతో పాటు తల్లి, ఇద్దరు పిల్లలు ఉన్నారు. రాజా ఆత్మహత్య చేసుకోవడంతో బంధువులు కన్నీరు మున్నీరుగా విలపించారు. మృతుని భార్య సునీత ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.



## అతిసారపై అవగాహన కార్యక్రమం



**వేంపల్లె, జూన్ 28, ప్రభాతవార్త ః**
వేంపల్లెలోని ఎస్సీ బాలికల వసతి గృహంలో అతిసార వ్యాధిపై తాళ్లపల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు డాక్టర్ స్వాతిసాయి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. శుక్రవారం వసతి గృహంలోని విద్యార్థినులకు అతిసార వ్యాధి వచ్చినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. అనంతరం హెల్త్ ఎడ్యుకేటర్ షఫివున్నీసా మాట్లాడుతూ దోమల నియంత్రణ, వాటి వల్ల వచ్చే వ్యాధులు, లక్షణాల గురించి అవగాహన కల్పించారు. అలాగే శుభ్రతతో పాటు వ్యక్తిగత శుభ్రతపై సీహెచ్‌వో వెంకటరత్నం విద్యార్థినులకు వివరించారు. ఎవరైనా ఆరోగ్య సమస్యలు వస్తే ఏఎన్ఎంలను సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్లు ఫకృద్దీన్, వెంకటలక్ష్మి, హాస్టల్ వార్డన్ సుజాత సిబ్బంది పాల్గొన్నారు.

**ప్రతి ఉద్యోగికి పదవీ విరమణ తప్పనిసరి** 4లో

**అమ్మ కోసం ప్రతి ఒక్కరు చెట్టు నాటాలి** 4లో

**సమస్యలపై త్వరితగతిన స్పందిస్తాం** 3 లో

## రేపు రోటరీ డిస్ట్రిక్ గవర్నర్, రోటరీ పట్టణ కార్యవర్గం ప్రమాణస్వీకారం

**ప్రొద్దుటూరు అర్బన్, జూన్ 28, ప్రభాతవార్త:**
రేపు రోటరీ డిస్ట్రిక్ 3160 గవర్నర్‌గా తాను, రోటరీ పట్టణ నూతన కార్యవర్గం ప్రమాణస్వీకారం జరగనుందని రోటరీ డిస్ట్రిక్ 3160 గవర్నర్‌గా 2024-25 సంవత్సరానికి ఎన్నికైన సాధు గోపాలకృష్ణ తెలిపారు. శుక్రవారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈనెల 30వ తేదిన స్థానిక రెడ్ల కళ్యాణమండపంలో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని,
కార్యక్రమంలో గుంటూరుకు చెందిన మాజీ వరల్డ్ రోటరాక్ట్ చైర్మెన్ రవి వడ్లమాని, జోనల్ అధికారులు విచ్చేయుచున్నారని వివరించారు. తనతో పాటు అసిస్టెంట్ గవర్నర్‌గా మల్లికార్జున, జిల్లా చీఫ్ సెక్రటరీగా జాకీర్ ఆహ్మద్, రోటరీ పట్టణ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా బాల సూర్యారావు, శ్రీధర శర్మ నియమితులవుతున్నారని తెలిపారు. కావున ప్రజలు, రొటెరియన్లు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రొటెరియన్లు పాల్గొన్నారు.



# పరిసరాల పరిశుభ్రతను పాటించండి-ఆరోగ్యంగా ఉండండి






**బద్వేల్, జూన్ 28, ప్రభాతవార్త:**
పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని ఆరోగ్యంగా జీవనం సాగించాలని తొట్టిగారి పల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రం హెల్త్ ఎడ్యుకేటర్ బి.వెంగయ్య తెలిపారు. శుక్రవారం బద్వేల్ మండలం తొట్టిగారిపల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ఎత్తిరాజుపల్లి నందు జరుగు ఫ్యామిటీ ఫిజీషియన్ కాన్సెప్ట్‌లో భాగంగా ఎత్తిరాజుపల్లి గ్రామమును దర్శించి, మాతా శిశు సంరక్షణ, పరిసరాల పరిశుభ్రతను ఆయన పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు సరైన సమయంలో వైద్య పరీక్షలు మరియు గర్భిణీ స్త్రీలు వ్యాధి నిరోదక టీకాలు, చిన్నపిల్లలకు వ్యాధి నిరోధక టీకాలు ఇప్పించుటవలన చిన్నపిల్లల్లో వచ్చు వ్యాధులు నివారణ చేసుకోవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గర్భిణీ స్త్రీలకు పోషకాహారం గురించి, మాతృత్వ వందన యోజన ప్రోగ్రాం గురించి మరియు ప్రధానమంత్రి మాతృత్వ సురక్ష అభయాన్ గురించి వివరించారు. అదేవిధంగా అడల్ట్ బిసిజి వ్యాక్సీన్, 108, 102 వెహికల్ ప్రాముఖ్యత గురించి వివరించారు. గ్రామం నందు పరిసరాల పరిశుభ్రత మరియు వ్యక్తిగత పరిశుభ్రత, నీటి ద్వారా వచ్చు డయేరియా కేసులపై, కీటకజనని వ్యాధులు మలేరియా, డెంగ్యూ జ్వరాలపైన ప్రజలకు ఆరోగ్య విద్య ద్వారా అవగాహణ కల్పించామన్నారు. కార్యక్రమంలో వి.జనార్ధన్, శ్రీరాములయ్య, హెల్త్‌అసిస్టెంట్ మహాలక్ష్మి, ఏఎన్ఎం, కమ్యూనిటి హెల్త్ ఆఫసర్‌హర్షిత, కార్యకర్తవెంకటలక్ష్మి, ఓబులయ్య, కుమార్ పాల్గొన్నారు.

## పుట్టాకు ఘన స్వాగతం పలికిన టిడిపి శ్రేణులు



**మైదుకూరు జూన్ 28, ప్రభాతవార్త :**
మైదుకూరు ఎమ్మెల్యేగా గెలిచి మొట్ట మొదటసారి స్వంత నియోజకవర్గంలో అడుగు పెడుతన్న సంధర్భంగా హైదరాబాద్ నుండి మైదుకూరు వస్తున్న సంధర్భంగా టిడిపి నాయకులు కార్యకర్తలు జిల్లా సరిహద్దు అయినటువంటి ఇడమడక వద్ద ఆయనకు బారి పూలమాలతో ఘనస్వాగతం పలికారు. అనంతరం తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు డిజే డ్యాన్సులతో ఉత్సాహంగా బాణసంచా పెల్చుతూ తమ అభిమానాన్ని చాటుకున్నారు. కడప జిల్లా టిడిపి అధికార ప్రతినిధి మునిశేఖర్ ఆధ్వర్యంలో భారి గజమాలతో ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ ను సత్కరించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని అన్నిమండలాల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## భూసార పరీక్షలు చేయించుకోవాలి

**పెండ్లిమర్రి, జూన్ 28, ప్రభాతవార్త:**



ప్రతి రైతు భూసార పరీక్షలు చేయించుకొని పంట సాగు చేసుకోవాలని పెండ్లిమర్రి వీహెచ్ఏ వసంత తెలిపారు. శుక్రవారం మండల కేంద్రమైన చెర్లోపల్లె గ్రామ పంచాయతీలో వసంతతో కలిసి సేకరించిన మట్టి నమూనాలను పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ పరీక్షల వలన భూమిలో ఉన్న ఎరువుల లభ్యత గురించి తెలుసుకోవచ్చన్నారు. ఎంత మోతాదులో ఎరువులు వేసుకోవాలో తెలుసుకొని సాగు ఖర్చులు తగ్గించుకోవాలన్నారు. రైతు భరోసా కేంద్రాన్ని సందర్శించి నమూనా చేయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు రైతులు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## డయేరియా వ్యాధిపై అప్రమత్తంగా ఉండండి

**తంబళ్లపల్లె, జూన్ 28, ప్రభాతవార్త:**



తంబళ్లపల్లె మండల పరిధిలో వ్యాపిస్తున్న డయేరియా వ్యాధిపై వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సామాజిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ వెంకటరామయ్య సూచించారు. శుక్రవారం ఆయన ఆసుపత్రి వైద్యులు, సిబ్బందితో సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డయేరియా రోగులు వచ్చిన వెంటనే వారికి యుద్ధ ప్రాతిపదికన సకాలంలో వైద్య ఎసేవలు అందించి ఉపశమనం కలిగించాలని సిబ్బందికి సూచించారు. వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత పాటించాలన్నారు. ఈ సమీక్షలో ఆసుపత్రి డాక్టర్లు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఇళ్ల వద్దకే పెన్షన్లు పంపిణీకి సిద్ధం కండి



**తంబళ్లపల్లె, జూన్ 28, ప్రభాతవార్త:**
తంబళ్లపల్లె మండలంలోని 12 సచివాలయాల పరిధిలోని 21 గ్రామ పంచాయతీలలో జులై 1న పింఛనుదారులకు ఇళ్ల వద్దకే వెళ్లి పంపిణీ చేయాలని ఇందుకు అధికారులు సిద్ధంగా ఉండాలని ఎంపీడీవో కృష్ణమూర్తి సూచించారు. శుక్రవారం ఆయన కార్యదర్శులు, సచివాలయ సిబ్బందితో జరిగిన సమీక్షలో మాట్లాడారు. పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఎలాంటి సమస్యలు ఎదురైనా తన దృష్టికి తీసుకురావాలని ఎంపీడీవో సూచించారు. ఈ సమీక్షలో ఏవో ఆనంద్‌కుమార్, ఈవోఆర్డీ దిలీప్‌కుమార్ నాయక్, సీనియర్ అసిస్టెంట్ బాలకృష్ణ నాయక్, వివేకానంద, కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## జులై 7న ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం

**జమ్మలమడుగు, జూన్ 28, ప్రభాతవార్త:**
సామాజిక పరివర్తకులు మందకృష్ణ మాదిగ నాయకత్వంలో జమ్మలమడుగు నియోజకవర్గ ఇన్‌ఛార్జి చిన్నయ్య మాదిగ ఆధ్వర్యంలో జమ్మలమడుగు ఆర్అండ్‌బీ అతిథి గృహంలో ఎమ్మార్పీఎస్ సమావేశాన్ని నిర్వహించడం జరిగింది. జిల్లా అధ్యక్షులు వెంకటేష్ మాదిగ మాట్లాడుతూ జులై 7న ఎమ్మార్పీఎస్ 30 సంవత్సరాల ఆవిర్భావ దినోత్సవాన్ని గ్రామ గ్రామాన జెండా ఆవిష్కరణలు చేసి ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. అనంతరం నూతన కమిటీ ఎన్నిక జరిగింది. ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులుగా వెంకటేష్, పెద్దముడియం మండల అధ్యక్షునిగా శ్రీకాంత్, మైలవరం అధ్యక్షునిగా మునిస్వామిని, జమ్మలమడుగు పట్టణ అధ్యక్షునిగా వెంకట సుబ్బయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పీ జిల్లా నాయకులు నరసింహులు, ఓబులేసు, సుబ్బరాయుడు, రామకృష్ణ, సహదేవుడు, కొండాపురం శీను, ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ అధ్యక్షులు దస్తగిరి, నాగరాజు, రాయుడు పాల్గొన్నారు.

## ఉపాధి కూలీ జీవితాలు చిద్రమవుతున్నా పట్టించుకోని ఉపాధి అధికారులు

**జమ్మలమడుగు, జూన్ 28, ప్రభాతవార్త:**
ఉపాధి కూలీల జీవితాలు చిద్రమవుతున్నా ఉపాధి అధికారులు పట్టించుకోవడం లేదని జమ్మలమడుగు సీపీఎం పార్టీ కార్యదర్శి ఏసుదాసు అన్నారు. ఈ సందర్భంగా ఆయన శుక్రవారం మాట్లాడుతూ గత ప్రభుత్వం లాగా కాకుండా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఉపాధి కూలీపైన నిజమైన విశ్వాసం చూపి వారిని ఆదుకోవాలని ఆయన తెలిపారు. 120 రోజులు ఉపాధి పనులు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పార్టీ కార్యదర్శి ఏసుదాసు, కమిటీ సభ్యులు దాసరి విజయ్ పాల్గొన్నారు.

## సహజవాయువుల వినియోగంపై విద్యార్థులకు అవగాహన

**సంబేపల్లె, జూన్ 28, ప్రభాతవార్త:**
సహజ వాయువుల వినియోగంపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ విద్యార్థులకు గ్యాస్ వినియోగం, వాడకంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. గ్యాస్ స్టౌ కింద పెట్టి వాడడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని సిలిండర్ కన్నా ఎత్తు భాగంలో పెట్టి వాడాలన్నారు. గ్యాస్ లీక్ అయిన సందర్భంగా కిటికీలు, డోర్లు తెరిచి ఉంచాలన్నారు. సహజ వనరులైన సోలార్ ఎనర్జీ, విండ్ ఎనర్జీ, టైడల్ ఎనర్జీలపై మన భవిష్యత్తు ఆధారపడి ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, ఇండెన్ గ్యాస్ ప్రతినిధులు పాల్గొన్నారు.




## ప్రభుత్వం విద్యాభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇస్తుంది

**రామాపురం, జూన్ 28, ప్రభాతవార్త:**
ప్రభుత్వం విద్యాభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని టీడీపీ నాయకుడు నీలకంఠారావుపేట ఉపసర్పంచ్ మహబూబ్ బాషా అన్నారు. మండలంలోని నీలకంఠారావుపేట మండల ప్రాథమిక పాఠశాల తెలుగు ఉర్దూ మీడియంలో విద్యార్థులకు శుక్రవారం పుస్తకాలు, బ్యాగులు, షూస్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు తెదేపా మైనార్టీ నాయకులు నీయాజ్ సయ్యద్, ముహీద్ షఫీ, రియాజ్, ఆసీఫ్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రకృతి వ్యవసాయం చేసే రైతులకు పట్టలు, డ్రమ్ములు పంపిణీ

**సంబేపల్లె, జూన్ 28, ప్రభాతవార్త:**
రసాయనిక ఎరువులు పురుగు మందులు వాడడం తగ్గించి ప్రకృతి వ్యవసాయంపై రైతులు ఆసక్తి చూపేందుకు ఎస్సీ కార్పొరేషన్ సహకారంతో శుక్రవారం ఎస్సీ రైతులకు టీడీపీ నాయకుల చేతుల మీదుగా పట్టలు, డ్రమ్ములు పంపిణీ చేశారు. ఉమ్మడి కడప జిల్లాలో ఎస్సీ కార్పొరేషన్ సహకారంతో నిధులు మంజూరయ్యాయని ఎన్నికల కోడ్ ఉన్నందున పంపిణీ చేయలేదని శుక్రవారం మండలంలోని ఎస్సీ రైతులకు పంపిణీ చేసినట్లు డీపీఎంయూ, ఏపీసీఎన్ఎఫ్ సిబ్బంది తెలిపారు. ప్రకృతి వ్యవసాయం చేసే రైతులు ద్రవ జీవామృతం కషాయాలు తయారు చేసుకోవడానికి ఈ డ్రమ్ములు, బట్టలు ఉపయోగపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో డీపీఎంయూ సిబ్బంది యశోధ, మానస, టీడీపీ నాయకులు నాగేశ్వర నాయుడు, మాదంబాసిరెడ్డి, పవన్‌కుమార్ రాజు, రామాంజులురెడ్డి, మట్లి వేణుగోపాల్ నాయుడు, రమణ, పెరుమల్లు ఏపీసీఎన్ఎఫ్ సిబ్బంది నారాయణ, శ్రీదేవి, లక్ష్మీ, శివయ్య, హరిప్రసాద్, బాబూమోహన్, వెంకటేశ్వర్లు, రైతులు పాల్గొన్నారు.

## ఇంటివద్దనే సామాజిక పింఛన్ల పంపిణీ

**వీరపునాయునిపల్లె, జూన్ 28, ప్రభాతవార్త :**
వీరపునాయునిపల్లె మండలంలో ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ల పంపిణీ జూలై 1వ తేదీన లబ్ధిదారుల ఇళ్లవద్దనే జరుగుతుందని ఎంపీడీవో పులిరామ్‌సింగ్ తెలిపారు. సచివాలయ సిబ్బంది ఉదయం 6.00గంటలకే లబ్ధిదారుల ఇళ్లవద్దకు వచ్చి పెన్షన్లు అందిస్తారన్నారు. ఈ విషయాన్ని లబ్ధిదారులు గమనించి ఇళ్లవద్దనే పింఛను డబ్బులు తీసుకోవాలని ఆయన కోరారు.

**- పులివెందుల రూరల్ :** ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ విషయమై సచివాలయ ఉద్యోగులు, నోడల్ అధికారులతో శుక్రవారం సాయంత్రం మున్సిపల్ కమీషనరు రమణారెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. పెన్షన్ల పంపిణీకి అవసరమైన సలహాలు, సూచనలు ఇచ్చారు. ఎవరైనా సిబ్బంది నిర్లక్ష్యం వహిస్తే శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## హత్యాయత్నం చేసిన వారిపై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలి

**ప్రొద్దుటూరు క్రైం, జూన్ 28, ప్రభాతవార్త:**
మానవ హక్కుల నేత, సామాజిక కార్యకర్త కరుణాకర్ యాదవ్ మీద జరిగిన హత్యా యత్నం కత్తులతో ఇంటి దగ్గరకు వచ్చి బెదిరింపు చేసి 24 గంటలు అవుతున్నా పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదఉ చేయకపోవడం ఏమిటని హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ కరుణాకర్ యాదవ్ తెలిపారు. రాష్ట్ర న్యాయస్థానంలో రిట్ పిటీషన్ దాఖలు చేయబోతున్నట్లు ఆయన తెలిపారు.

## స్థలం విషయమై ఘర్షణ - ఒకరికి గాయాలు

**వీరపునాయునిపల్లె, జూన్ 28, ప్రభాతవార్త :**



వీరపునాయునిపల్లె మండలంలోని అనిమెల గ్రామంలో గురువారం సాయంత్రం ఇంటి స్థలం విషయమై ఘర్షణ జరిగింది. ఈ ఘర్షణలో బాబు అనే వ్యక్తికి గాయాలైనట్లు వీరపునాయునిపల్లె ఎస్సై వెంకటరెడ్డి తెలిపారు. బోగాదెన్న, శ్రీరాములు, చిన్న బోగాదెన్న దాడికి పాల్పడినట్లు బాధితుడు ఫిర్యాదు చేశారన్నారు. బాబు చేతివేళ్లకు రక్తగాయాలు కావడంతో వేంపల్లె ప్రభుత్వ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించినట్లు ఆయన తెలిపారు.

## జూలై 1న ప్రత్యేక కేటగిరి అభ్యర్థుల దరఖాస్తుల పరిశీలన

**వేంపల్లె, జూన్ 28, ప్రభాతవార్త :**
ఆర్జీయూకేటీ పరిధిలోని ఇడుపులపాయ, నూజివీడు, శ్రీకాకుళం, ఒంగోలు క్యాంపస్‌లలో ఆరేళ్ల సమీకృత ఇంజినీరింగ్ కోర్సులో ప్రవేశాలకు సంబంధించి ప్రత్యేక కేటగిరి అభ్యర్థుల దరఖాస్తుల దరఖాస్తును జూలై 1 నుండి పరిశీలించనున్నట్లు ఆర్జీయూకేటీ అధికారులు తెలిపారు. సైనిక సంతతి పిల్లలకు జూలై 1 నుండి 3వరకు, ఎన్‌సీసీ విద్యార్థులకు 3 నుండి 5వ తేదీ వరకు, దివ్యాంగులకు 3న, క్రీడా కోటా కింద 3 నుండి 5వ తేదీ వరకు, భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులకు 2, 3 తేదీలలో దరఖాస్తుల పరిశీలన ఉంటుందన్నారు. నూజివీడు, ఇడుపులపాయ ప్రాంగణాలో జూలై 22, 23 తేదీలలో, ఒంగోలు (ఇడుపులపాయ) ప్రాంగణంలో జూలై 24, 25 తేదీలలో, శ్రీకాకుళం ప్రాంగణంలో జూలై 26, 27 తేదీలలో ధ్రువపత్రాల పరిశీలన చేస్తున్నట్లు అధికారులు తెలిపారు.

## తెలుగు బృహస్పతి పి.వి.నరసింహారావు

**వేంపల్లె, జూన్ 28, ప్రభాతవార్త :**



మాజీప్రధాని పి.వి.నరసింహారావు తెలుగు బృహస్పతి, ఆర్థిక మాంత్రికుడని ఏపీ కాంగ్రెస్ కమిటీ మీడియా ఛైర్మన్ డాక్టర్ ఎన్.తులసిరెడ్డి కొనియాడారు. పి.వి.నరసింహారావు జయంతి సందర్భంగా వేంపల్లెలో కాంగ్రెస్ నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. బహుభాషా కోవిదుడు, బహుముఖ ప్రజ్ఞాశాలి, స్వాతంత్ర్య సమరయోధుడు పి.వి.అని తులసిరెడ్డి అన్నారు. క్లిష్ట సమయంలో ప్రధానమంత్రి పదవి స్వీకరించి, ప్రభుత్వాన్ని సమర్థవంతంగా నడిపారన్నారు. అలాగే ఆర్థిక సంస్కరణలు చేపట్టి, దేశాన్ని సంక్షోభం నుండి కాపాడిన అపర చాణక్యుడు అన్నారు. ఆధునిక భారత నిర్మాత పి.వి.నరసింహారావు అన్నారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణ, అమర్‌నాథ్‌రెడ్డి, ఉత్తన్న, చెన్నకేశవ, బద్రి, రవి, నాగ, శ్రీను, బాషా, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## దోమల నిర్మూలనకు సమిష్టి కషి చేయాలి



**పీలేరు, జూన్ 28 ప్రభాతవార్త:**
దోమలు మనకు అనుకూల శత్రువులు, మన ఇల్లే వాటికి ఆవాసం, మన రక్తమే దోమకు ఆహారం, దోమకాటువల్లే మనిషికి నివారణలేని జబ్బులు కల్పించే దోమ నిర్మూలనకు సమిష్టి కషిచేయాలని డాక్టర్ వేణుగోపాల్ విద్యార్థులకు సూచించారు. శుక్రవారం పీలేరులో వైద్యసిబ్బంది చేపట్టిన ఫ్రైడే డ్రైడే కార్యక్రమాలు సబ్‌యూనిట్ అధికారి విద్యాసాగర్ ఆధ్వర్యంలో పీలేరు ప్రభుత్వ వసతిగహాల్లో చేపట్టిన దోమలు నివారణ, మిలాథియన్-25 శాతం మందు పిచికారి కార్యక్రమాల్ని ఆయన ఆకస్మికంగా తనిఖీచేశారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ మలేరియా, డెంగీ, చికెన్‌గున్యా, బోధకాలు మెదడువాపు వ్యాధులు నుంచి మనల్ని మనం కాపాడుకోవడానికి ముందస్తు నివారణ చర్యలు అంశంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రాంతీయ సబ్‌యూనిట్ అధికారి విద్యాసాగర్, ప్రిన్సిపాల్ అరుణ, ప్రమీళ, చిన్నయ్య, ఏఎన్ఎం, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## కొందరు అధికారుల నిర్లక్ష్యం, అహంకార ధోరణి వీడాలి

**సిద్ధవటం, జూన్ 28, ప్రభాతవార్త:**



రాజంపేట నియోజకవర్గ వ్యాప్తంగా ప్రతి ప్రభుత్వ ఆఫీసుల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాన్ ఫోటోలు ఇప్పటికి దాదాపు చాలా చోట్ల పెట్టకపోవడం చూస్తుంటే అయిదేళ్లుగా వైకాపా నాయకుల పల్లకి మోసిన కొందరు అధికారులు వైకాపా పార్టీనే ఇంకా అధికారంలో ఉందనే భ్రమలో ఉన్నట్లు ఉన్నారని టిడిపి పార్టీ సిద్ధవటం మండల సీనియర్ నాయకులు, రాజంపేట పార్లమెంట్ ఉపాధ్యక్షులు పుత్తా రామచంద్రయ్య పేర్కొన్నారు. ఇకనైనా పద్ధతి మార్చుకొని రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు సీఎం, డిప్యూటి సీఎం ఫోటోలు ప్రతి ప్రభుత్వ ఆఫీసుల్లో పెట్టాలని తెలియజేశారు. అలాగే ఒకపై గతంలో మాదిరికాకుండా పద్ధతి మార్చుకొని ప్రజల సమస్యలపైన ప్రభుత్వ ఆఫీసులకి వచ్చే సామాన్య ప్రజలతో సఖ్యతగా ఉంటూ వారి సమస్యలకు పరిష్కారం చూపాలని ఆయన తెలిపారు.

## టిడిపి రాష్ట్ర అధ్యక్షున్ని కలిసిన జగన్ రాజు

**రాజంపేట అర్బన్, జూన్ 28, ప్రభాతవార్త:**



టిడిపి రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావును అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు జగన్‌మోహన్ రాజు శుక్రవారం కలిశారు. టిడిపి రాష్ట్ర అధ్యక్షునిగా ఎంపికైన సంధర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ సంధర్భంగా ఇరువురి నాయకుల మధ్య తాజా రాజకీయ పరిస్థితులపై చర్చించినట్లు తెలుస్తోంది. ఈ కార్యక్రమంలో రాజంపేట పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి దొరస్వామినాయుడు, టిడిపి రాష్ట్ర కార్యదర్శి ముస్తాక్‌హుస్సేన్ పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వీఆర్ఏకు తీవ్రగాయాలు

**రాజంపేట అర్బన్, జూన్ 27, ప్రభాతవార్త:**



రాజంపేట మండలం మందపల్లి వీఆర్ఏ వెంకటరమణ బుధవారం రాత్రి బోయనపల్లి దగ్గర జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రగాయాలకు గురయ్యాడు. ప్రమాదంలో రక్తం క్లాట్ కావడంతో పరిస్థితి విషమంగా మారింది. వెంటనే కుటుంబసభ్యులు వేలూరు హాస్పిటల్‌కు తరలించారు. తలలో బ్లడ్ కావడంతో ఆపరేషన్ చేయాలని వైద్యులు కుటుంబసభ్యులకు తెలిపారు. రమణ ఆర్థిక పరిస్థితి బాగలేకపోవడంతో ప్రభుత్వం ఆదుకోవాలని కుటుంబసభ్యులు కోరారు. దాతలు ఆపన్నహస్తం అందించి ఆదుకోవాలని కోరారు. ఆర్థిక సాయం అందించే దాతలు క్రింద తెలిపిన ఫోన్ పే నెంబర్ 89781 94097(మర్రి నాగేంద్ర)కు పంపాలని కోరారు.

## పాదయాత్రతో తిరుమలకు వెళ్లిన టీడీపీ నాయకులు

**బ్రహ్మంగారిమఠం, జూన్ 28, ప్రభాతవార్త :**
మండలంలోని పలువురు టీడీపీ నాయకులు శుక్రవారం బ్రహ్మంగారిమఠం నుంచి తిరుమలకు కాలినడకన బయలుదేరారు. 2024 సార్వత్రిక ఎన్నికలలో మైదుకూరు శాసన సభ్యునిగా పుట్టా సుధాకర్ యాదవ్ అత్యధిక మెజార్టీతో గెలుపొందడంతో ఈ నేపథ్యాన్ని పురస్కరించుకుని వీరు తిరుమలకు తరలి వెళ్లారు. ముందుగా మఠంలోని వీరబ్రహ్మేంద్ర స్వామిని దర్శించుకుని అనంతరం పాదయాత్రకు తరలి వెళ్లారు. మండల నాయకులు చెన్నుపల్లి సుబ్బారెడ్డి, ఎ.ఆర్.శ్రీనివాసులరెడ్డి, సాంబశివారెడ్డి, పట్టాబి, మేకల సుధాకర్ యాదవ్‌ల ఆధ్వర్యంలో తరలిన ఈ తిరుమల పాదయాత్ర బోగా వీరయ్య, చల్లవీరన్న, దేవరకొండ సురేంద్ర, దాసరి మధుసూధన్‌రావు, ఆరవ రఘురామయ్య, బోలా శ్రీనివాసులు, శీలం నరసింహులు గౌడ్, ఆకుల శివ తదితరులు పాల్గొన్నారు.



## నేడే జాతీయ లోక్ అదాలత్

**కడప లీగల్, జూన్ 28, ప్రభాతవార్త:**
జిల్లా వ్యాప్తంగా శనివారం ఉదయం 10.30 నుంచి సాయంత్రం 5 గంటల వరకు జాతీయ లోక్ అదాలత్ నిర్వహిస్తున్నట్లు జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీమతి శ్రీదేవి, సీనియర్ సివిల్ జడ్జీ బాబాఫక్రుద్దీన్‌లు ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 22 బెంచీలు ఏర్పాటు చేయడం జరిగింది. కడప 6, ప్రొద్దుటూరు 4, రాజంపేట 1, రాయచోటి 4, బద్వేలు 2, పులివెందుల, కమలాపురం, జమ్మలమడుగు, లక్కిరెడ్డిపల్లె, మైదుకూరులో ఒక్కో బెంచీని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కక్షిదారులు జాతీయ లోక్ అదాలత్‌లో తమ కేసులను రాజీ చేసుకొని సత్వర న్యాయం పొందవచ్చని న్యాయవాదులు, రెవెన్యూ అధికారులు, బ్యాంక్ అధికారులు, ఇన్సూరెన్స్, పోలీసు, ఇతర శాఖల అధికారులు జాతీయ లోక్ అదాలత్‌ను జయప్రదం చేయాలని కోరారు.

## నేడు 18వ విడత బహిరంగ సభ

**నిమ్మనపల్లె, జూన్ 28 ప్రభాతవార్త:**
అన్నమయ్యజిల్లా నిమ్మనపల్లె మండలంలో శనివారం మధ్యాహ్నం 2గంటలకు 18వ విడత బహిరంగసభ నిర్వహిస్తున్నట్లు ఏపిఓ రమేష్ తెలిపారు. ఈ సభకు స్థానిక ఎమ్మెల్యే షాజహాన్‌బాషా, జిల్లా డ్వామాపీడి మద్దిలేటి తదతరులు హాజరవుతారు. మండలంలోని మండల, గ్రామస్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొని సమావేశాన్ని విజయవంతం చేయాలన్నారు.

## అధిక వర్షాలకు బండవంక తెగి గ్రామాల్లోకి నీరు

**నిమ్మనపల్లె, జూన్ 28 ప్రభాతవార్త:**
నిమ్మనపల్లె మండలం రాచవేటివారిపల్లె పంచాయితీలో అధిక వర్షాలకు బండవంక తెగిపోయి గ్రామంలోకి నీరు చేరిందని ఓ బ్రిడ్జిని నిర్మించి ఆదుకోవాలని మాలమహానాడు మండల అధ్యక్షులు మాణిక్యం శుక్రవారం జరిగిన గ్రామ సభలో సర్పంచ్ సుబ్రమణ్యంకు వినతిపత్రం అందజేశారు. ఈ గ్రామ సభలో గ్రామ కార్యదర్శి మారప్ప, గ్రామస్థులు పాల్గొన్నారు.

## అమ్మవారికి ప్రత్యేక పూజలు

**రామసముద్రం, జూన్ 28 ప్రభాతవార్త :**
మండలంలోని పెద్దకురప్పల్లె పంచాయతీలోని తిరుమలరెడ్డిపల్లె గ్రామంలో వెలసిన గ్రామదేవత మారెమ్మ అమ్మవారికి వేపాకు, పొంగల్ నైవేద్యం సమర్పించి పలు రకాల పుష్పాలతో అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అమ్మవారికి కీర్తనలు చేసి భక్తులకు దర్శింపచేశారు. ఈ కార్యక్రమంలో భక్తాదులు పాల్గొన్నారు.

### వైకాపా అక్రమ ఆస్థులను
## వెనక్కి తీసుకోవాలి



**మదనపల్లె, జూన్ 28 ప్రభాతవార్త :**
వైకాపానేతల కబ్జాల్లో ఉన్న అక్రమ ఆస్థులను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని వీసికే పార్టీ నేత పిటిఎం శివప్రసాద్ డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ మదనపల్లె, తంబళ్లపల్లె, పుంగనూరు, పీలేరు, రాయచోటి నియోజకవర్గాల్లో వేలకోట్ల విలువ చేసే ప్రభుత్వ భూములను వైకాపా నేతలు ఆక్రమించుకొన్నారన్నారు. వీటిపై ప్రభుత్వం విచారణ జరిపి వెంటనే స్వాధీనం చేసుకోవాలన్నారు. వైకాపా ప్రభుత్వ పాలన చివరిలో నాయకులు అనేక భూకబ్జాలకు పాల్పడ్డారన్నారు. కబ్జాలు చేసిన భూములను లేవుట్లుగా వేసి ప్లాట్లుగా విక్రయించారన్నారు. అక్రమ లేవుట్లపై విచారణ జరిపి బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. కబ్జాలకు సహకరించిన ప్రభుత్వ అధికారులపై కఠినచర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో వీసికే పార్టీ నాయకులు రెడ్డప్ప, రవిశంకర్, రాయల్ సూరి, రెడ్డి ప్రసాద్, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

### హార్సిలీహిల్స్‌లో
## రాష్ట్ర స్థాయి శిక్షణా తరగతులు




**మదనపల్లె, జూన్ 28 ప్రభాతవార్త :**
ప్రముఖ వేసవి విడిది అయిన హార్సిలీహిల్స్‌లో జూలై 24, 25వ తేదీల్లో రాష్ట్రస్థాయి శిక్షణా తరగతులు జరగనున్నట్లు రాష్ట్ర మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఉపాధ్యక్షులు రామచంద్రయ్య తెలిపారు. శుక్రవారం పట్టణంలోని ఎస్టీయూకార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ హార్సిలీహిల్స్‌లో జరగనున్న మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర స్థాయి శిక్షణా తరగతులకు రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపల్ కార్పోరేషన్ నుంచి 300మంది పారిశుద్ధ్య కార్మికులు శిక్షణా తరగతుల్లో పాల్గొంటారన్నారు. కార్మికుల హక్కులు, చట్టాలు, శ్రమదోపిడి, రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై అవగాహన కల్పించడానికి ఈ శిక్షణా తరగతులు ఎంతో దోహదపడుతాయన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా కాంట్రాక్టు పద్ధతిలో పనిచేస్తున్న ఉద్యోగులను రెగ్యులర్ చేసి సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ, రాష్ట్ర మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి సురేష్‌కుమార్, జిల్లా గౌరవ అధ్యక్షులు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## బాధ్యతల స్వీకరణ

**కడప వైద్యవిభాగం, జూన్ 28, ప్రభాతవార్త:**
మంగళగిరి తెదేపా కార్యాలయంలో శుక్రవారం తెదేపా రాష్ట్ర అధ్యక్షులుగా పల్లా శ్రీనివాసరావు ప్రమాణ స్వీకారం చేసి బాధ్యతలు చేపట్టారు. ఈ మేరకు ఆయనను మర్యాదపూర్వకంగా కలిసిన తెదేపా రాష్ట్ర ఉపాధ్యక్షులు వి.ఎస్.అమీర్‌బాబు శుభాకాంక్షలు తెలిపారు.




## తెలుగు దేశం పార్టీ నాయకులు శాంతికాముకులు

**ఒంటిమిట్ట, జూన్28, ప్రభాతవార్త:**
తెలుగు దేశం పార్టీ నాయకులు శాంతి కాముకులు అని రాష్ట్ర టిడిపి ఆదికార ప్రతినిది మేడా విజయశేఖర్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ఆయన స్దానిక హరితా హోటల్‌లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ వైకాపా నాయకులు ఆన్యాయంగా తెలుగుదేశంపార్టీ నాయకులను నిందిస్తున్నరన్నారు. దాడులు చేస్తున్నరని నిందిస్తున్నరన్నరు. గత ప్రభుత్వంలో తెలుగుదేశం పార్టీ నాయకులపై ఆనేక కేసులు నమెదు చేశారన్నారు. ఆన్యాయంగా మాపై గతంలో కేసులు నమెదు చేశారన్నారు. నామీద కూడా కేసులు నమెదు చేశారన్నారు. నందలూరు మండల ఎంపిపి ఈ రాజ్యం మాది, ఆదికారం మాది ఆని మట్లాడుతున్నరన్నారు. జిల్లా కేంద్రాలలో వైకాపా పార్టీ కార్యలయాలు నిర్మిస్తున్నరని, వాటికి సుమారు 100 కోట్లు ఖర్చు ఆవుంతదని తెలిపారు. ఈ డబ్బులు ఎలా వచ్చాయే వైకాపా నాయకులుసమాదానం చెప్పాలన్నారు. రాజంపేట ఇన్‌చార్జిపై 15 రోజులలో క్లారిటి వస్తుందనితెలిపారు. ఇప్పటి వరకు ఇన్‌చార్జిను నియమించినట్లు తమకు తెలియదన్నారు. రాష్ట్ర మాజీ డైరక్టర్ కోమరా వెంకటసరసయ్య మాట్లాడుతూ రాజంపేట నియెజక



వర్గంలో ఒక నిశ్శబ్ద యుద్ధం జరుగుతావుంది. ఎవరికి వారే మే మే ఇన్‌చార్జిలము ఆని చేబుతున్నరు. ఇన్‌చార్జిను పార్టీ నియమించితే జిల్లా ఆదికారులకు సమాచారం పార్టీ ఆదిస్టానం తెలియజేస్తుందన్నారు. రాజంపేట నియెజకవర్గంలో నాన్‌లోకల్ ప్రయెగం వికటించిందన్నారు. ఒక లోకల్‌నాయకుడు, సమర్దవంతుడైన యువనాయకుడని రాజంపేట నియెజక వర్గ ఇన్‌చార్జిగా నియమించాలని మన ప్రియతమ ముఖ్యమంత్రి నారా చ ంద్రబాబునాయుడును కోరుతున్నరన్నారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి నాయకులు న్యాయవాది రామదాసు, చింతగింజల సుబ్రమణ్యం, రఘురాంరెడ్డి, మెదుగులు నరసింహాలు, దత్తాత్రేయ, దిలీప్, బివిరమణ తదితరులు పాల్గోన్నరు.

## ప్రారంభానికి నోచుకోని సచివాలయం

-లక్షల కోసి నిర్మించిన కార్యాలయం నిర్మానుషంగా ఉంది -పూర్తి అయ్యి ఆరు నెలలు అయినా ప్రారంభం కలేదు

**నందలూరు, జూన్ 28, ప్రభాతవార్త:**
నందలూరు మండలం లోని నాగిరెడ్డిపల్లె మేజర్ పంచాయతీ కాచెందిన సచివాలయం 1 నిర్మాణాలు పూర్తి అయిన ప్రారంభించేందుకు అధికారులు నాయకులు విముఖత చూపుతున్నారు దేనికో అని స్థానిక ప్రజలు గుసగుసలాడుతున్నారు. మండలంలోని 11 పంచాయతీల్లో దాదాపు అన్ని సచివాలయాలు పూర్తయి వాటిల్లో అధికారులు విధులు కొనసాగిస్తూ ఉండగా మేజర్ పంచాయతీకి చెందిన సచివాలయం 1 పని పూర్తయినప్పటికీ ప్రారంభించక పోవడం విమర్శలకు తావిస్తోంది. ప్రతి నెల సుమారు రూపాయలు 20000 చెల్లించి అద్దే భవనాల్లో విధులు నిర్వహిస్తున్నారు. ఈ సచివాలయంలో ఇప్పటికే పనులు పూర్తి అయి ఆరు నెలలు గడుస్తున్నా దీనిని ప్రారంభించక పోవడం వెనక ఏం మతలబు ఉందో అర్థం కాని పరిస్థితి నెలకిని ఉంది. వైసీపీ నాయకులు ఈ సచివాయలం పై సీత కన్ను వేశారని, ప్రస్తుతం అధికారం లోనికి వచ్చిన తెలుగుదేశం పార్టీ వారైనా ఈ సచివాలయాన్ని వీలైనంత త్వరగా ప్రారంభించాలని స్థానిక ప్రజలు కోరుకుంటున్నారు. సుమారు 30 మందికి పైగా కాంట్రాక్టు, శాశ్వత ఉద్యోగులు పనిచేస్తున్న ఈ మేజర్ పంచాయతీ సచివాయలం 1 నుండే తమ విధులకు



హాజరవుతారు. ఇప్పుడు ఉన్నటువంటి అద్దె భవనంలో వారు వాడే పనిముట్లు పెట్టేందుకు స్థలం లేనందున ఆర్ అండ్ బి బంగ్లాని అవసరాలకు వాడుకోవడం, అధికారులు పనిచేసేందుకు అద్దె భవనం వాడడం ఏమిటో అని ప్రజలు విమర్శిస్తున్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యం

**పీలేరు, జూన్ 28 ప్రభాతవార్తః**
అర్హులైన ప్రతి ఒక్కరి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడం జరుగుతుందని పీలేరు ఎమ్మెల్యే నల్లారి కిషోర్‌కుమార్‌రెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయం వద్ద అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జూలై 1వ తేదీనుంచి అర్హులైన ప్రతి ఒక్కరికి వద్దాప్య పింఛన్లు రూ.7వేలు అందించడం జరుగుతుందన్నారు. ఈసందర్భంగా నల్లారి కిషోర్‌కుమార్‌రెడ్డికి మండల నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. మండలంలోని ప్రజలు నన్ను బాగా ఆదరించిందన్నారు. మండలంలోని గర్నిమిట్ట గ్రామ ప్రజలు నాకు వెయ్యి ఓట్లు మెజారిటీ సాధించి పెట్టారని కొనియాడారు. అలాగే 15 సార్లు ఎన్నికలలో పోటీచేశాం. ముఖ్యమంత్రి, మంత్రి, ఎమ్మెల్యే పదవులలో మాకుటుంబ సభ్యులు అనుభవించారు. మనల్ని ఇబ్బందులు పెట్టిన వారిని మనం ఇబ్బందులు పెట్టకూడదు, ప్రత్యేకించి అప్పట్లో మనకు సమస్యలు పెట్టిన వారిపై క్రమ పద్దతిలో తగిన బుద్దిచెబుదాం. అధికారులతో కార్యకర్తలు, కుటుంబ సభ్యులు కలిసి మెలసి పనిచేయాలి, ఎట్టి పరిస్థితిలోను, ప్రజలకు ఇబ్బందులు కలిగించకూడదు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు సక్రమంగా అర్హులైన ప్రతి ఒక్కరికి అందించే ఏర్పాటుచేయండి. ముందుగా కార్యకర్తల సమావేశం అనంతరం అధికారుల సమీక్ష సమావేశంలో ఆదేశాలు ఇచ్చిన పీలేరు ఎమ్మెల్యే కిషోర్‌కుమార్‌రెడ్డి, ఈ కార్యక్రమంలో తెదేపా మండల అధ్యక్షురాలు గీతమ్మ, మహేంద్రరెడ్డి, ధనుంజయ, చరణ్, శివారెడ్డి, మాజీ ఎంపీపీ పాపిరెడ్డిగారి రఘునాధరెడ్డి, కండెక్టర్ రమణ, హరినాధరెడ్డి, సురేష్‌రెడ్డి, సూర్యప్రకాష్‌రెడ్డి, రవీంద్రనాధరెడ్డి, సుధాకర్‌నాయుడు రాజశేఖర్‌నాయుడు, వెంకటరమణారెడ్డి, ఎంజీవి. రమణ, తదితరులు పాల్గొన్నారు.



## కలికిరి ఉపసర్పంచ్ రాజీనామా



**కలికిరి, జూన్ 28, ప్రభాతవార్త:**
కలికిరి మేజర్ పంచాయతీ సర్పంచ్ నబీరున్నీసా శుక్రవారం తన ఉపసర్పంచ్ పదవికి రాజీనామా చేసి రాజీనామా పత్రాన్ని కలికిరి పంచాయతీ కార్యాలయంలో పంచాయతీ ఈవో గురుమోహన్‌కు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తన వ్యక్తిగత కారణాలతో ఉపసర్పంచ్ పదవికి రాజీనామా చేస్తున్నాన్నారు. వార్డు మెంబర్‌గా కొనసాగుతానన్నారు.

## కిలికిరి జడ్పీటీసీ వైఎస్ఆర్‌సీపీకి గుడ్‌బై

**కలికిరి, జూన్ 28, ప్రభాతవార్త:**
కలికిరి మండలం వైసీపీ మద్దతుతో గెలిచిన జడ్పీటీసీ కాకర్ల పద్మజా లోకవర్ధన్ వైసీపీకి తన పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేసి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి లేఖ పంపారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ పద్మజ మాట్లాడుతూ తన వ్యక్తిగత కారణాలతో వైసీపీకి, సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు.



### పింఛన్ల పంపిణీ సజావుగా జరిగేలా
## అధికారులు చూడాలి

**కలికిరి, జూన్ 28, ప్రభాతవార్త:**
మండలంలోని 14 పంచాయతీల్లో జులై 1న జరగనున్న వృద్ధాప్య పింఛన్లు దివ్యాంగ పింఛన్లు అన్ని రకాల పింఛన్లు లబ్ధిదారులకు సకాలంలో అందించేలా పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది అధికారుల బృందం పనిచేయాలని ఎంపీడీవో రామకృష్ణ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఎంపీడీవో కార్యాలయంలో పింఛన్ల పంపిణీపై తీసుకోవాల్సిన చర్యల గురించి అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు జులై 1వ తేదీ ఇంటింటికి వెళ్లి పింఛన్లు ప్రభుత్వం పెంచిన నగదును లబ్ధిదారులకు అందజేయాలన్నారు. ఈ సమావేశంలో పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## నగదు గోల్ మాల్

– పోలీసులకు పిర్యాదు

**కలికిరి, జూన్ 28, ప్రభాతవార్త:**
మహల్ పోస్టాఫీస్ పరిధిలో ఖాతాదారులు కట్టిన ఆర్డీ నగదును గతంలో పనిచేసిన పోస్టుమాస్టర్ ప్రభుత్వ ఖాతాలో జమ చేయకుండా తన సొంతానికి వాడుకొని అధిక మొత్తంలో గోల్ మాల్ చేసినట్లు మహల్ పోస్టాఫీస్ పరిధిలో ప్రచారం జరుగుతోంది. ఈ విషయంపై వాల్మీకిపురం పోస్టల్ ఇన్‌స్పెక్టర్ పవన్‌కుమార్ పోస్టల్ శాఖ ఉన్నతాధికారులు మహల్ పోస్టాఫీస్ పరిధిలోని ఖాతాదారులను విచారించి వారు చెల్లించిన ఆర్డీ నగదు ప్రభుత్వ ఖాతాలో జమ కాలేదని గుర్తించి గతంలోపనిచేసిన పోస్టుమాస్టర్‌పై కలికిరి పీఎస్‌లో ఫిర్యాదు చేశారు. ఈ సమాచారం మహల్ పంచాయతీలో ఖాతాదారులకు తెలియడంతో తాము కట్టిన నగదును జమ చేశారా లేదా అని ఆందోళన చెందుతున్నారు. ఏది ఏమైనప్పటికీ నగదు గోల్‌మాల్‌పై అధికారులపై చర్యలు తీసుకొని ఖాతాదారుల నగదు ఇప్పించేలా చర్యలు తీసుకోవాల్సి ఉంది.

## సమస్యలపై త్వరితగతిన స్పందిస్తాం

పంచాయతీ కార్యదర్శి గురుమోహన్

**పీలేరు, జూన్ 28 ప్రభాతవార్తః**
స్థానిక పంచాయతీ సమస్యలు తమ దష్టికి వచ్చిన సమస్యలపై త్వరతిగతిన స్పందిస్తానని పంచాయతీ కార్యదర్శి గురుమోహన్ అన్నారు. శుక్రవారం స్థానిక పంచాయతీ కార్యాలయంలోని సమావేశ మందిరంలో విలేకరులతో మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్, జిల్లా పంచాయతీ అధికారుల ఆదేశాల మేరకు పీలేరు పంచాయతీ కార్యదర్శిగా నూతనంగా బాధ్యతలను చేపట్టామన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మేజర్ పంచాయతీలో ఉన్న సమస్యలను అవరోధాలు లేకుండా అభివద్ధికి అధికారుల సమన్వయంతో ప్రజల భాగస్వామ్యంతో ముందుకు తీసుకుపోతామన్నారు. అలాగే మేజర్ పంచాయతీ పీలేరులో జరుగుతున్న విషయాలపై క్షుణ్ణంగా పరిశీలించడమే కాకుండా తమ దష్టికి వచ్చిన సమస్యలను కూడా సకాలంలో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పరిష్కరించేందుకు కషిచేస్తానని అలాగే పీలేరు ఎంపీడీఓ ఉపేంద్రరెడ్డి సహకారంతో పంచాయతీ అభివద్ధికి కషిచేస్తానని సంయుక్తంగా ఎంపీడీఓ, నూతన ఈవో గురుమోహన్ ప్రసంగించారు. పట్టణంలో ఎలాంటి సమస్యలకు తావివ్వకుండా ప్రజలందరికి అందుబాటులో ఉంటామన్నారు. పంచాయతీ పరిధిలో గతంలో నిధులు పెద్దఎత్తున అవకతవకలు జరిగాయని ఆరోపణలు ఉన్నాయన్నారు. అవి తమ దష్టికి వస్తే ఖచ్చితంగా చర్యలు తీసుకుంటామని మళ్లీ అలాంటి అక్రమాలు పునరావతం కాకుండా చూస్తామన్నారు.



మాట్లాడుతున్న పంచాయతీ కార్యదర్శి గురుమోహన్

### పండ్ల తోటల సాగుకు
## ఉపాధి హామీ ప్రోత్సాహం



**అట్లూరు, జూన్ 28 ,ప్రభాతవార్త:**
చిన్న సన్నకారు రైతులకు పండ్ల తోటల పెంపకానికి ఉపాధి హామీ పథకం రైతులకు ప్రోత్సాహాన్ని అందిస్తుందని ఉపాధి హామీ ప్లాంటేషన్ సూపర్వైజర్ మల్లేశ్వర రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం అట్లూరు ఉపాధి హామీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా జామ, మామిడి, చీని, సన్న నిమ్మ, సపోటా, సీతఫలం, ఉసిరి, దానిమ్మ ఒంటి పండ్ల తోటలు పెంపకంనకు ఆసక్తి గల చిన్న,సన్న కారు రైతుల నుండి దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. కుటుంబానికి 5 ఎకరాలు లోపు భూమి కలిగి ఉండాలన్నారు. ఆసక్తి గల రైతులు తమ హూమికి సంబంధించి వన్ బి అడంగల్ భూమి పాస్‌బుక్‌తో సహా ఏపీ ఓను, కాని ప్లాంటేషన్ పూపర్వైజర్ ఫోన్ నెంబర్: 9000891246 ని సంప్రదించవచ్చన్నారు.

## కార్మికులకు కనీస సౌకర్యాలు కల్పించాలి




**కడప వైద్యవిభాగం, జూన్ 28, ప్రభాతవార్త:**
వాణిజ్య, పరిశ్రమ, వ్యవసాయ, భవన నిర్మాణ కార్మికులకు తగిన పనులు లేక నేటికీ కనీస సౌకర్యాలైన గూడు, గుడ్డ, బట్టకు నోచుకోలేక ఉన్నారని భవన నిర్మాణ వాణిజ్య పరిశ్రమ కాంర్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు బిట్టి. వెంకట రమణ, జాతీయ అధ్యక్షులు దేవేందర్‌లు అన్నారు. ఈ సందర్భంగా వారు శుక్రవారం ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కార్మికుల సమస్యలపై వారికి ఉన్న కష్టాలపై నిరంతరం భవన నిర్మాణ వాణిజ్య పరిశ్రమ కార్మిక సంఘం పోరాటం చేయడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. సంఘంలో సభ్యత్వం తీసుకున్న ప్రతి సభ్యునికి కుటుంబంలో ఎవరైనా చనిపోతే సంఘం నుంచి రూ.5వేలు ఇస్తామని హామీ ఇచ్చారు. తెల్ల రేషన్‌కార్డు ఉన్న ప్రతి ఒక్కరూ సంఘంలో చేరడానికి అర్హులన్నారు. ఈ కార్యక్రమంలో జాతతీయ అధ్యక్షులు దేవేందర్, ఏపీ రాష్ట్ర అధ్యక్షులు కె.రెడ్డయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షుడు సిగ వెంకట సుబ్బయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మద్దూరు సుబ్బరాయుడు, రాష్ట్ర స్టూడెంట్ అధ్యక్షుడు నాగరాజులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ స్థలాలు కబ్జాచేస్తే కఠిన చర్యలు



కాలనీలో పర్యటిస్తున్న ఎమ్మెల్యే

**మదనపల్లె, జూన్ 28 ప్రభాతవార్త :**
ప్రభుత్వ స్థలాలు కబ్జా చేస్తే కఠిన చర్యలు ఉంటాయని ఎమ్మెల్యే షాజహాన్‌బాషా తెలిపారు. శుక్రవారం పట్టణంలోని బికెపల్లి కాలనీలో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ఆయనకు కబ్జాకు గురైన ఇంటిస్థలాలపై పలువురు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కబ్జాకు గురైన స్థలాలను గుర్తించి అర్హులైన నిరుపేదలకు ఇవ్వాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. ఎక్కడైనా ప్రభుత్వ స్థలాలను అన్యాక్రాంతం చేస్తే ఉపేక్షించేది లేదన్నారు. అనంతరం కాలనీలో నెలకొన్న పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. తదనంతరం రూరల్ మండలం కొత్త ఇండ్లు ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేశారు. ఏస్టేట్‌లో సమస్యలపై పలువురు ఎమ్మెల్యేకి విన్నవించారు. ప్రజాసమస్యలు ఎక్కడున్నా తక్షణం పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం అందజేసే సంక్షేమ పథకాలు అర్హులకు అందరికి అందేలా చర్యలు తీసుకొంటామన్నారు. బికెపల్లి కాలనీ కార్యక్రమంలో తహశీల్దార్ రమాదేవి, హౌసింగ్ ఏఈ దీన్‌దయాల్, సర్వేయర్ బాలసుబ్రమణ్యం, విఆర్‌ఓ, వివిధశాఖల అధికారులు పాల్గొన్నారు.

## రాష్ట్ర అధ్యక్షున్ని కలిసిన శ్రీరామ్ చినబాబు



పుష్పగుచ్ఛం అందజేస్తున్న దృశ్యం

**మదనపల్లె, జూన్ 28 ప్రభాతవార్త :**
రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసులను తెలుగుయువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్‌చినబాబు కలిశారు. శుక్రవారం మంగళగిరి టిడిపి కేంద్ర కార్యాలయంలో అధ్యక్షున్ని కలసి పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఐటిశాఖామంత్రి నారాలోకేష్ ఆధ్వర్యంలో రాష్ట్రం అన్ని విధాల అభివృద్ధి చెందుతుందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని ముఖ్యమంత్రి నెరవేర్చుతారన్నారు. గత ప్రభుత్వ అరాచకాలకు ప్రజలు ఎంతో ఇబ్బందులు పడ్డారని ఎన్‌డిఏ కూటమి ఆధ్వర్యంలో రాష్ట్రం అన్ని విధాల అభివృద్ధి చెందుతుందన్నారు. నూతనంగా నియామకం అయిన రాష్ట్ర అధ్యక్షులు ఆధ్వర్యంలో పార్టీ బలోపేతం అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట నరసింహా ప్రసాద్, లోహిత్, దొరస్వామినాయుడు, మహబూబ్‌ఖాన్‌లు పాల్గొన్నారు.

### తల్లిదండ్రులను చంపిన
## నిందితున్ని కఠినంగా శిక్షించాలి

**మదనపల్లెక్రైం, జూన్ 28 ప్రభాతవార్త :**
అన్నమయ్య జిల్లాలోని గుర్రప్పగారిపల్లె పంచాయితీ కొత్తపల్లెలో తల్లిదండ్రులు సుబ్బన్న, నాగమ్మలకు విషం ఇచ్చి చంపిన నిందితుడు కుమారుడు రమణయ్య, కోడలు కళావతిలను కఠినంగా శిక్షించాలని సీనియర్ సిటిజన్స్ వేల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మునిగోపాల్‌క్రిష్ణ డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం ఆయన ఓ ప్రకటనలో తెలిపారు. ఆస్థికోసం తల్లిదండ్రులను కోడలు, కుమారుడు ఇలాంటి ఘటనలకు పాల్పడడం అనైతికం అన్నారు. ఇలాంటి వారిని వెంటనే అరెస్టుచేసి కఠినంగా శిక్షలు పడేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

# గత ప్రభుత్వానికి...చేతల ప్రభుత్వానికి తేడా చూపిస్తా : ముక్కా రూపానందరెడ్డి

**రైల్వేకోడూరు, జూన్ 28, ప్రభాతవార్త:**

గత ప్రభుత్వం ఒత్తితి మాటలతో కాలం గడిపిందని ప్రస్తుతం టిడిపి ప్రభుత్వం చెప్పిందే చేస్తుందని, అభివృద్ధికి నాంది పలుకుతుందని రైల్వే కోడూరు టిడిపి ఇన్చార్జి కింగ్ మేకర్ ముక్కా రూపానందరెడ్డి అన్నారు. శుక్రవారం రైల్వేకోడూరు పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ అభివృద్ధి కోసం చేపట్టిన పనులకు ఎమ్మెల్యే అరవ శ్రీధర్ తో పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్నో సంవత్సరాలుగా అభివృద్ధి ఎరుగని రైల్వేకోడూరు ను అతి త్వరలో అభివృద్ధి దిశగా తీసుకెళ్తానని ముక్కా రూపానందరెడ్డి అన్నారు. ముఖ్యంగా రైల్వేకోడూరు ఎన్నికలలో హామీలను అమలు చేయడంలో తిరుగులేని విజయభావుట ఎగరవేస్తామని అన్నారు. ఎన్నికల ముందు ఆర్టీసీ బస్టాండ్ అభివృద్ధికి నోచుకోలేదని ఉద్దేశంతో ప్రజల అభీష్టం మేరకు ప్రభుత్వం వచ్చిన నెలలోనే సంబంధిత రవాణాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆదేశంతో ఆర్టీసీ బస్టాండును అభివృద్ధి చేసేందుకు కంకణ బద్ధులై పనిచేస్తున్నామని వారు తెలిపారు. ముఖ్యంగా వైసీపీ ప్రభుత్వం గద్దె దించారని ఆయన అన్నారు. ప్రస్తుతం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పూర్తిస్థాయిలో చెప్పిందే అమలు చేయడంలో ఆయన అనుభవజ్ఞులని రానున్న రోజుల్లో రైల్వేకోడూరు నియోజవర్గాన్ని అన్ని రంగాల్లో ముందుంచుతామని ఆయన అన్నారు. రైల్వేకోడూరు నియోజకవర్గంలోని ఐదు మండలాలలో ప్రజల అభీష్టం మేరకు సమస్యలను దృష్టిలో ఉంచుకొని అంచెలంచెలుగా అభివృద్ధి చేసేందుకు శ్రీకారం చుట్టామని ఆయన తెలియజేశారు. ఎమ్మెల్యే అరవ శ్రీధర్ యువకుడిని ఉత్సాహవంతుడని ఉమ్మడి ప్రభుత్వంలో అభివృద్ధి పట్ల శ్రద్ధ వహిస్తున్నారని ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ కంట్రోలర్ శివారెడ్డి జనసేన నాయకుటు నాగేంద్ర, పిసిఎన్ బ్రదర్, టిడిపి



నాయకులు కట్టా గుండయ్య నాయుడు, తుమ్మెద తిరుపాల్ మంగంపేట నాయకులు తల్లెం రమణారెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రవికుమార్ రాజు, శెట్టిగుంట షఫీ తోపాటు వీఆర్వో అరవ వెంకటయ్య, వీరాంజనేయులు, తులసితో పాటు ప్రభుత్వ ఉద్యోగులు పాల్గొన్నారు.

# జోనల్ స్థాయిలో రెండు అవార్డులు సాధించిన కెవికె ఒనిపెంట



**మైదుకూరు రూరల్, జూన్ 28, ప్రభాతవార్త:**

ఏటిఏఆర్ఐ-జడ్ఓఎన్ ఈ-సి టి ఆర్ ఐ(జాతీయ పొగాకు పరిశోధన సంస్థ) మరియు డాక్టర్ వైయస్సార్ ఉద్యాన విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో జోనల్ వార్షిక సంక్షేమ సమావేశాలు కృషి విజ్ఞాన కేంద్రం వారివి 25వ తేదీ నుండి 27వ తేదీ వరకు తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరం లోని సిటిఆర్ఐలో జరిగినవి. ఈ సదస్సులో వివిధ కృషి విజ్ఞాన కేంద్రాల వారు రైతులకు చేసిన కార్యక్రమాలకు గాను వివిధ స్థాయిలో అవార్డులను అందజేశారు. కృషి విజ్ఞాన కేంద్రం, ఒనిపెంట వారికి కూడా చిరుధాన్యాల సాగు ప్రోత్సాహం కింద ప్రశంసా పత్రం అందజేయబడింది. కెవికె వారు చిరుధాన్యాల విస్తీర్ణం పెంపుతో పాటు సంబంధిత శిక్షణ కార్యక్రమాలు, నిర్వహించడం వలన చిరుధాన్యాల కింద రైతులు అధిక దిగుబడి సాధించగలిగారని తెలియజేశారు. దీనితోపాటు ఉత్తమ బాక్స్ అవార్డు వార్షిక నివేదిక కింద సాధించడం జరిగింది. ఈ అవార్డులను కెవికె ఒనిపెంట సీనియర్ శాస్త్రవేత్త మరియు అధిపతి డాక్టర్ ఎమ్.బాలకృష్ణ ఈ సమావేశంలో పాల్గొని డాక్టర్ షేక్.ఎన్.మీరా, డైరెక్టర్ ఏ టిఏఆర్ఐ, జాతీయ నునే గింజల పరిశోధన సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ డాక్టర్ మధు డాక్టర్ ఈ కరుణ శ్రీ విస్తరణ సంచాలకులు డాక్టర్ వైయస్సార్ హెచ్ యు వారి చేతుల మీదుగా స్వీకరించడం జరిగింది. ఈ గుర్తింపు కెవికె ఒనిపెంట శాస్త్రవేత్తలు శ్రీ విద్యారాణి, డాక్టర్ బి.ఎస్ కాంతి శ్రీ మరియు ఫిరోజ్ హుస్సేన్, వారికి మరియు రైతులందరికీ కెవికె అధిపతి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# రాష్ట్రంలో ఉద్యోగులు ఆర్థిక ప్రయోజనాలు అందక ఇబ్బందులు పడుతున్నారు





**కడప వైద్యవిభాగం, జూన్ 28, ప్రభాతవార్త:**

గత కొంత కాలంగా రాష్ట్రంలో ఐఏఎస్‌ల నుంచి ఆఫీస్ సబార్డినేట్ వరకు రావాల్సిన ఆర్థిక ప్రయోజనాలు అందక పని భారం పెరిగి ప్రజలలో ఉద్యోగులు ఉపాధ్యాయులు ఆత్మాభిమానం దెబ్బతినేలా వ్యాఖ్యలు చర్యలు చాలా చూశామని ఏపీ ప్రభుత్వ ఉద్యోగుల రాష్ట్ర కార్యదర్శి రఘురామనాయుడు, జిల్లా అధ్యక్షులు ఎం.రమేష్‌కుమార్‌లు అన్నారు. శుక్రవారం ఈ సందర్భంగా మా సంఘం కార్యాలయం నుంచి సుమారు 500 మంది ఉద్యోగులతో ర్యాలీగా వెళ్లి జిల్లా కలెక్టరుకు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. అనంతరం వారు మీడియాతో మాట్లాడారు. ఏపీ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం, ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు సూర్యనారాయణ ఉద్యోగుల హక్కులను కాపాడడానికి పిడికిలి బిగించి గొంతెత్తిన మా నాయకుడిని శారీరకంగా, మానసికంగా వేధించడం చాలా బాధాకరమన్నారు. కావునా మా నాయకుడిపై పెట్టిన అక్రమ కేసులన్నీ బేషరతుగా ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కడప ఏపీ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జిల్లా కార్యదర్శి సుదర్శన్‌రెడ్డి, ట్రెజరర్ చంద్రశేఖర్, జిల్లా కార్యవర్గ సభ్యులు, కడప సిటీ అధ్యక్షులు కృష్ణప్రసాద్, ప్రొద్దుటూరు తాలూకా అధ్యక్షులు కృష్ణప్రసాద్, ప్రొద్దుటూరు తాలూకా అధ్యక్షులు ప్రభాకర్‌రావు, కమలాపురం తాలూకా అధ్యక్షులు ఓబులేసు, జమ్మలమడుగు తాలూకా అధ్యక్షులు రాజశేఖర్, సిద్ధవటం తాలూకా అధ్యక్షులు మురళీకృష్ణ, కార్యవర్గ సభ్యులు, వివిధ శాఖ ఉద్యోగులు, పెన్షనర్లు పాల్గొన్నారు.

# విద్యార్థులకు బస్సు సౌకర్యం కల్పించాలంటూ వినతి

**గాలివీడు, జూన్ 28(ప్రభాతవార్త):**



మండల పరిధిలోని తలముడిపి, కొర్లకుంట, పందికుంట గ్రామాల విద్యార్థుల సౌకర్యార్థం బస్సు సర్వీసును ఏర్పాటు చేయాలని ఓల్డ్ స్టూడెంట్ అసోసియేషన్ ప్రెసిడెంట్ చంద్రశేఖర్ శుక్రవారం రవాణాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డిని కలిసి వినతిపత్రం సమర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత విద్యార్థులు నూలివీడులో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు వెళ్లి చదువుకోవాలంటే పాఠశాల సమయానికి బస్సు సర్వీసులు లేక ఎన్నో అవస్థలు పడుతూ ఆటోలు, ద్విచక్రవాహనాలను ఆశ్రయించి తరచూ విద్యార్థులు ప్రమాదాలకు గురయ్యే వారని మంత్రి ముందు ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే స్పందించిన మంత్రి రాంప్రసాద్‌రెడ్డి తక్షణమే విద్యార్థులకు బస్సు సౌకర్యం కల్పించాలని సిబ్బందిని ఆదేశించారు. మంత్రి ఆదేశాలతో ఓల్డ్ స్టూడెంట్ అసోసియేషన్ సభ్యులు హర్షం వ్యక్తం చేస్తూ వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఓల్డ్ స్టూడెంట్స్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ వేల్పుల జనార్ధన్, సభ్యులు పాల్గొన్నారు.

# సన్ షైన్ ఆసుపత్రి ప్రారంభం



**ప్రొద్దుటూరు అర్బన్, జూన్ 28, ప్రభాతవార్త:**

పట్టణంలోని గాంధీ రోడ్డులోని మౌలానా ఆజాద్ వీధిలో నూతనంగా ఏర్పాటుచేసిన సన్‌షైన్ హాస్పిటల్‌ను శుక్రవారం శాంతరామ్ మెడికల్ కాలేజి చైర్మెన్ శాంతరాముడు, ప్రొద్దుటూరు శాసనసభ్యుడు నంద్యాల వరదరాజుల రెడ్డి, మాజీ శాసనమండలి సభ్యుడు చదిపిరాళ్ల నారాయణరెడ్డి ప్రారంభించారు. ఈ ప్రారంభ కార్యక్రమంలో సంధ్యారాణి, సత్యప్రసాద్, డాక్టర్ జీవిజీ మహేష్, స్వరూప్‌కుమార్ రెడ్డి, రామమునిరెడ్డి పట్టణంలోని పలువురు డాక్టర్లు, లాయర్లు, ప్రముఖులు పాల్గొన్నారు. సన్‌షైన్ ఆసుపత్రి వైద్యులు డాక్టర్ నజ్మా బిజాన్, డాక్టర్ మొహమ్మద్ ఇర్ఫాన్‌లు మాట్లాడుతూ బిపి, షుగర్, థైరాయిడ్, ఉబ్బసము, గ్యాస్ ట్రబుల్, కామెర్లు, పక్షవాతము, తిమ్మిర్లు, డెంగ్యూ, విశజ్వరాలు, నరముల బలహీనత, విరేచనములు, వాంతులు, దగ్గు, టిబి అస్తమా చికిత్సలతో పాటు 24గంటల అత్యవసర కేసులు, గర్భవతులకు హై బీపీ, షుగర్, థైరాయిడ్ బాలింతలకు సంబంధించిన సమస్యలు, కుటుంబ నియంత్రణ సేవల, సంతానసాఫల్య సేవలు తదితర జబ్బులకు సంబంధించిన వైద్య చికిత్సలు చేయబడునన్నారు.

# ఎమ్మెల్యే పుట్టాకు ఘన స్వాగతం

**దువ్వూరు, జూన్ 28, ప్రభాతవార్త:**



మైదుకూరు శాసనసభ్యునిగా విజయం సాధించి శాసనసభలో ప్రమాణస్వీకారం చేసి నియోజకవర్గానికి మొట్టమొదటి సారిగా విచ్చేసిన మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్‌కు దువ్వూరు మండలంలో పార్టీ నాయకులు, అభిమానులు, కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు. జిల్లా సరిహద్దు అయిన ఇడమడక, కానగూడూరు, దువ్వూరు, గుడిపాడు, చింతకుంటగ్రామాల్లో పార్టీ నాయకులు, కార్యకర్తలు మోటర్ సైకిల్ ర్యాలీ నిర్వహించి ఘన స్వాగతం పలికారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ తనను గెలిపించిన ప్రజలకు అభివాదం చేస్తూ ప్రజలతో మమేకమయ్యారు. అలాగే కోలాటం, బాణాసంచా కాల్చుతూ తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు సందడి చేశారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ కన్వీనర్ బోరెడ్డి వెంకట రమణారెడ్డి, పాపినేని రాంబాబు, బుక్కాయపల్లె సుబ్బారెడ్డి, చింతకుంట మాజీ సర్పంచ్ ఉశేన్‌సాహెబ్ తదితరులు పాల్గొన్నారు. మొదటిసారిగా దువ్వూరు మండలానికి రావడంతో మండల కేంద్రమైన దువ్వూరులో పెద్దఎత్తున బాణాసంచా కాల్చి ఎమ్మెల్యే పుట్టాకు ఘణస్వాగతం పలికారు.

గ్రామస్థుల ఫిర్యాదును పరిశీలించాం..

# చర్యలు తీసుకుంటాం



**చిట్వేలి, జూన్ 28, ప్రభాతవార్త:**

మండల పరిధిలోని సి.కందులవారిపల్లె పంచాయతీ ఉపాధి ఫీల్డ్ అసిస్టెంట్‌పై గ్రామస్థులు చేసిన ఆరోపణలు పరిశీలించామని, వెంటనే చర్యలు చేపడతామని డ్వామా ఏపీడీ ప్రతాప్ పేర్కొన్నారు. శుక్రవారం మధ్యాహ్నం సి.కందులవారిపల్లి సచివాలయంలో ఉపాధి ఏపీవో చంద్రకళ ఆధ్వర్యంలో ఫిర్యాదుదారులు, బాధితులతో కలిసి సమావేశం నిర్వహించారు. స్పందనలో పేర్కొన్న విధంగా ఫీల్డ్ అసిస్టెంట్ అవకతవకలకు పాల్పడ్డారన్న ఫిర్యాదులపై సంబంధిత వ్యక్తులతో వివరణ చేపట్టామన్నారు. జాబ్‌కార్డు తయారీకి నగదు తీసుకోవడం, అటవీశాఖ పేరుతో కూలీల దగ్గర నగదు వసూలు చేయడం, ఉద్యోగిగా ఉండి ఎన్నికల ప్రచారంలో పాల్గొనడం, పనులకు వెళ్లని వారికి హాజరు వేసి వచ్చిన నగదును సగం సగం పంచుకోవడం లాంటి ఫిర్యాదులు ఫీల్డ్ అసిస్టెంట్‌పై వచ్చాయన్నారు. నిజాన్ని పరిశీలించే క్రమంలో బాధితులను విచారించిన తరువాత అవి అన్నీ వాస్తవమే అని ఏపీడీ ప్రతాప్ అన్నారు. సేకరించిన ఆధారాలతో నివేదిక రూపొందించి డ్వామా పీడీకి, జిల్లా కలెక్టరుకు సమర్పించి అనంతరం ఫీల్డ్ అసిస్టెంట్‌పై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో టీఏ మల్లికార్జునమ్మ, పిర్యాదుదారులు కాకర్ల నాగార్జున, ఉప సర్పంచ్ బాలు రెడ్డయ్య, గ్రామ పెద్దలు బాలు, రామాంజనేయులు నాయుడు, లారీ సుబ్బరాయుడు, నంద్యాల ధనుంజయ, డేరంగుల వెంకటేష్, రాయున సుబ్బరాయుడు, బాధిత ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

# నరసింహయ్యకు పీహెచ్‌డీ ప్రధానం

**ప్రొద్దుటూరు అర్బన్, జూన్ 28, ప్రభాతవార్త:**



స్థానిక వైఎస్ఆర్ ఇంజనీరింగ్ కళాశాల యోగివేమన యూనివర్సిటి ప్రొద్దుటూరులోని కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగానికి చెందిన నరసింహయ్యకు పీహెచ్‌డీ డిగ్రీ ప్రధానం చేశారు. ఈయన ఆచార్య నాగరాజు ఆధ్వర్యంలో పిహెచ్‌డీ పొందారు. ఈయన ఎర్లీ డిటెక్షన్ అండ్ క్లాసిఫికేషన్ ఆఫ్ బ్రెస్ట్ క్యాన్సర్ యూజింగ్ మిషన్ లెర్నింగ్ అల్లారిథమ్స్ అనే అంశంపై పరిశోధన చేసి పీహెచ్‌డీ పట్టాను సాధించారు. ఈయన యోగివేమన యూనివర్సిటి డిగ్రీని ప్రధానం చేశారు. ఇందులో భాగంగా 7పేపర్స్ ప్రచురించగా అందులో 3స్కోపస్, 1వెబ్ సైన్స్, 3అంతర్జాతీయ జర్నల్స్ ప్రచురించాడు. ఈ అంశం గురించి వివరిస్తూ ప్రపంచంలో నూటికి 20మంది స్త్రీలు బ్రెస్ట్ క్యాన్సర్ ద్వారా చనిపోవడం జరుగు తుంది. ఈ పరిశోధన వలన ముందుగానే క్యాన్సర్‌ను గుర్తించి సరైన వైద్యం ద్వారా స్త్రీలను కాపాడ వచ్చు. ఈ పద్ధతి ద్వారా స్త్రీలు ఇంటిదగ్గరే క్యాన్సర్ ఉందో లేదో తెలుసుకొని వైద్యున్ని సంప్రదించవచ్చు దీని యొక్క ప్రత్యేకత. ఈ పీహెచ్‌డీ అవార్డు పట్ల కళాశాల ప్రధానాచార్యులు ఆచార్య నాగరాజు, డీన్ ఆచార్య కెవి రమణయ్య మరియు పలువురు హెచ్‌వోడీలు సహాయచార్యులు మరియు బోధనేతర సిబ్బంది నరసింహయ్యను అభినందించారు. కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డాక్టర్ కిరణ్ మరియు డాక్టర్ ప్రదీఫ్‌కుమార్ రెడ్డి అభినందనలు తెలిపారు.

# ప్రతి ఉద్యోగికి పదవీ విరమణ తప్పనిసరి

– హెచ్ఎం పురుషోత్తంరెడ్డి



**చిట్వేలి, జూన్ 28, ప్రభాతవార్త:**

ఉద్యోగాన్ని నిర్వర్తించిన ప్రతి ఒక్కరికి పదవీ విరమణ తప్పనిసరని ఉన్నత పాఠశాల హెచ్ఎం పురుషోత్తంరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ఉదయం ఉపాధ్యాయులు బద్వేలు వాసి గానుగపెంట శేషఫని పదవీ విరమణ కార్యక్రమాన్ని సహ ఉపాధ్యాయులు ఘనంగా నిర్వమించారు. శేషఫణితో పాటు ధర్మపత్ని అన్నపూర్ణను శాలువా, పూలమాల బహుమతులతో ఘనంగా సత్కరించారు. హెచ్ఎం పురుషోత్తంరెడ్డి ఉప హెచ్ఎం ఏబీఎన్ ప్రసాద్ సహా ఉపాధ్యాయులు మాట్లాడుతూ 27 సంవత్సరాల పాటు తన ఉపాధ్యాయ, ఉద్యోగ ధర్మాన్ని దిగ్విజయంగా నిర్వహించారని శేషఫణిని కొనియాడారు. చిట్వేలిలో ఉన్నత పాఠశాలలో తన అనుబంధశం అత్యంత విలువైందని పలువురన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు శేషఫి కుటుంబ సభ్యులు, ఉపాధ్యాయులు తిరుమల విశ్వనాథం, డి.శ్రీనివాసులు, స్వతంత్రబాబు, దుర్గరాజు, రాజశేఖర్, సహ ఉపాధ్యాయులు, పాఠశాల కమిటీ చైర్మన్ రెడ్డమ్మ, పిల్లలు పెద్దఎత్తున పాల్గొన్నారు.



# అమ్మ కోసం ప్రతి ఒక్కరు చెట్టు నాటాలి

**రాజంపేట అర్బన్, జూన్ 28, ప్రభాతవార్త:**

పర్యావరణ సమతుల్యం పాటించడానికి భారతదేశ ప్రతి పౌరుడు తన తల్లి పేరుతో ఒక మొక్కను నాటాలని ప్రధాని నరేంద్రమోడి పిలుపు మేరకు శుక్రవారం బిజెపి అసెంబ్లీ ఇంచార్జ్ పోతుగుంట రమేష్ నాయుడు రాజంపేటలోని మన్నూరు ప్రభుత్వ హైస్కూల్ ఆవరణలో కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ సంధర్భంగా బీజేపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, నంద్యాల జిల్లా ఇంచార్జ్ పొతుగుంట రమేష్ నాయుడు మాట్లాడుతూ శ్యామ ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి జూన్ 23 నుండి వారి జయంతి జూలై 6వరకు ప్రతి ఒక్కరూ కూడ ఒక చెట్టును తమ తల్లి పేరుమీద నాటి సంరక్షించాలని ప్రధానమంత్రి నరేంద్ర మోడి పిలువు నివ్వడం జరిగిందన్నారు. పర్యావరణం సమతుల్యం దెబ్బతిన్న కారణంగా భారతదేశంలో ఈ సంవత్సరం ఎన్నడూ లేని విధంగా 50డిగ్రీల పైన ఎండలు మనం చేశామన్నారు. అందువల్ల ప్రతి పౌరుడు కూడ ఒక చెట్టును నాటి దానిని సంరక్షించినప్పుడే వాతావరణ సమతుల్యం దెబ్బ తినకుండా ఉంటుందని అన్నారు. కావున ప్రతి పౌరుడు కూడ తమ వంతు బాధ్యతగా వారి ఇండ్ల దగ్గర, ప్రభుత్వ పాఠశాలలు, ఖాలీ మైదానాలు కానీ ఎంచుకొని ఒక చెట్టు నాటి సంరక్షించాలని ఈ సంధర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి పట్టుపోగుల ఆదినారాయణ, బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి.పాపయ్య, బిజెపి పట్టణప్రధాన కార్యదర్శి రమణ, బిజెపి నాయకులు కే.శ్రీనివాసులు, మానవత స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు షేక్ అబ్దుల్లా తదితరులు పాల్గొన్నారు.



# పింఛన్ల పంపిణీకి ఏర్పాట్లు పూర్తి



**దువ్వూరు, జూన్ 28, ప్రభాతవార్త:**

జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జూలై 1వ తేదిన వృద్ధులకు, వికలాంగులకు, వితంతువులకు ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేసేందుకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఎంపీడీఓ సుగుణ శ్రీ, తహీసీల్దార్ ఉమారాణిలు అన్నారు. పింఛన్ల పంపిణీపై శుక్రవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలోని సభా భవణ్‌లో సచివాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, వీఆర్ఓలచే సమావేశం నిర్వహించారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ దువ్వూరు మండలంలోని 15గ్రామాల సచివాలయం పరిధిలో 7470మంది వివిధ రకాల పింఛన్లు తీసుకుంటూన్నరని పేర్కొన్నారు. వీరికి 4కోట్ల 96లక్షల 23వేల రూపాయలు విడుదల చేశారన్నారు. 1వ తేది పంపిణీ చేసేందుకు మండలంలోని 15గ్రామ సచివాలయాల్లో ఉన్న 130 మంది సిబ్బందిని వినియోగిస్తున్నట్లు తెలిపారు. ఒక్కొక్క ఉద్యోగి 57మందికి పింఛన్లు ఇవ్వవలసి ఉంటుందన్నారు. ఇప్పటికే సచివాలయ ఉద్యోగులకు ఎవరికి పింఛన్ ఇవ్వాలనే విశయాన్ని కూడ మ్యాపింగ్ చేసినట్లు పేర్కొన్నారు. వృద్ధులకు, వితంతువులకు జూలై 1వ తేదిన 7వేలు, వికలాంగులకు 6వేలు, 5వేలు పింఛన్ వచ్చే వారికి 10వేలు, 10వేలు పింఛన్ వచ్చే వారికి 15వేల చొప్పున సిబ్బంది పింఛన్లు అందజేస్తారన్నారు. అలాగే 1వ తేదిన పింఛన్‌లు పంపిణీ చేసే సమయంలో సిబ్బంది వద్ద ఎక్కువ డబ్బులు ఉన్నందున వారికి రక్షణగా పోలీస్ సిబ్బందిని కూడ వినియోగిస్తున్నట్లు తెలిపారు. డబ్బు తీసుకువెల్లే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను ఎస్ఐ శ్రీనివాసులు వివరించారు. ఈ సమావేశంలో మండలంలోని సచివాలయం సిబ్బంది, ఇతర ఉద్యోగస్థులు పాల్గొన్నారు.